నవతెలంగాణ

మన శేరిలింగంపల్లి

నియోజకవర్గం ప్రత్యేక సంచిక

రంగారెడ్డి | 8 పేజీలు | సోమవారం | 28 ఆగస్టు 2023



ప్రగతి పథంలో శేరిలింగంపల్లి

రూ.9 వేల కోట్ల నిధులతో నియోజకవర్గం అభివృద్ధి

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ.. ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపుతున్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. డ్రయినేజీల సమస్యలకు చెక్ పెట్టి వర్షకాలంలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. నియోజకవర్గంలోని అన్నీ డివిజన్‌లలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఎప్పటికప్పుడూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ వారి మన్ననలు పొందుతున్నారు. శేరిలింగంపల్లిలో అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల తీరుగా దూసుకుపోతున్నాయి. 'మన నియోజకవర్గం'లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, విప్ అరికపూడి గాంధీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కథనం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు 2లో...



- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ
- వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి
- రోడ్ల నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలకు చెక్
- తాగునీటి వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ

జీహెచ్ఎంసీ నిధులతో చేపట్టినవి

సర్కిల్స్	వర్క్‌లు	నిధులు
శేరిలింగంపల్లి సర్కిల్	2335	697.74 కోట్లు
చందానగర్ సర్కిల్	6612	901. 23 కోట్లు
కూకట్పల్లి సర్కిల్	8947	369.17 కోట్లు
మొత్తం	17,894	2200.00 కోట్లు



ఆహ్లాదకరంగా ఫారెస్ట్ ట్రెక్ పార్క్

రూ.7.38 కోట్ల వ్యయంతో 256 ఎకరాల్లో విస్తీర్ణం

చిల్కూర్ ఫారెస్ట్ బ్లాక్ పరిధిలో మంచిరేవులో ఏర్పాటు

7లో...

పేదల పక్షాన సీపీఐ(ఎం)

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- భవన నిర్మాణ కార్మికులకు అండ
- అంగన్‌వాడీలకు చేయూత
- శేరిలింగంపల్లి, మియాపూర్ ప్రాంతాల్లోని కార్మికుల సమస్యలపై ఉద్యమాలు

శేరిలింగంపల్లి నియోజకవర్గం అర్బన్ ప్రాంతం అయినప్పటికీ.. అదే స్థాయిలో పేదలకు సైతం ఉన్నారు. పెద్ద పెద్ద భవనాల పక్కనే అనేక గుడిసెలు దర్శనమిస్తాయి. క్లాస్ ఏరియా పక్కనే స్లమ్ ఏరియాలు ఉంటాయి. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కార్మికులు, భవన కార్మిక కార్మికులు ఉంటారు. వీరికి అండగా నిలుస్తోంది సీపీఐ(ఎం). ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోంది. కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తోంది. పేదల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం తనవంతు పాత్ర పోషిస్తోంది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

8లో...

ప్రగతి పథంలో శేరిలింగంపల్లి

- రూ.9 వేల కోట్ల నిధులతో నియోజకవర్గం అభివృద్ధి
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గాంధీ
- వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి
- రోడ్ల నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలకు చెక్
- తాగునీటి వసతుల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

బంగారు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా నియోజకవర్గంలో సుమారు రూ.9176 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. సీసీరోడ్లు, డ్రయినేజీ, సీట్ర్ లైట్స్, కల్‌వర్ట్స్, ఫార్కులు, జీహెచ్‌ఎమ్‌సీ ప్రాజెక్టుల నిధులతో అండర్‌పాస్,బ్రిడ్జిలు,ఫ్లైఓవర్లు,స్ట్రామ్ వాటర్ డ్రైన్ తదితర నిర్మాణానికి సుమారు రూ.2691 కోట్ల నిధులు తీసుకొచ్చారు. లింక్ రోడ్ల ఏర్పాటుకు సుమారు రూ.404 .53 కోట్లు తీసుకొచ్చారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి తాగునీటి పైపులైన్ కోసం మంజూరు చేసిన నిధులు రూ151.48కోట్లు సీవరేజ్ పైప్‌లైన్ కొరకు మంజూరు చేసిన నిధులు రూ.15.47 కోట్లు షేక్ పెట్ నుంచి మాదాపూర్ వరకు రూ.40 కోట్లతో తాగునీటి వసతి కల్పించారు. ఎస్‌టీపీ నిర్మాణానికి గాను రూ. 397.66 కోట్లు మంజూరు చేశారు.

చెరువుల సుందరీకరణ

చెరువుల సుందరీకరణలో భాగంగా సుమారు రూ.141 కోట్లతో 38 చెరువులను అభివృద్ధి చేయడం జరిగింది. ఈర్ల చెరువు వద్ద నాలా అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి 462 పబ్లిక్ టాయిలెట్స్ అండ్ షీ టాయిలెట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్మాణాలు చేపడుతున్నారు.

విద్యుత్ సమస్యలకు చెక్

విద్యుత్ శాఖ వారు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుద్దీకరణకు మంజూరు చేసిన నిధులు రూ.911.94 కోట్లు. 10 సబ్ స్టేషన్లు మంజూరు చేయడం అయినది. అందులో 9 సబ్ స్టేషన్లు అందుబాటులో ఉన్నవి.

డబుల్ బెడ్రూం ఇండ్లు :

నల్లగండ్ల (సర్వే నెంబర్ 125) గుల్మోహర్ పార్క్ 216 ఇండ్లు , సాయి నగర్ హాఫీజ్పేట్ 128 ఇండ్లు పూర్తి అయ్యాయి. నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా రూ. 25 కోట్ల మంజూరు చేయగా సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్స్, యూత్ బిల్డింగ్, వాటర్ సంప్, పార్క్స్, మహిళా భవన్, కొండాపూ ర్ జిల్లా ఆస్పత్రిలో వసతులు, పరికరాలు అందుబాటులోకి తెచ్చారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం :

7,374 కొత్త ఆహార భద్రత కార్డులను రేషన్ కార్డు మంజూరీ చేశారు. దళితబంధు ద్వారా 100 మంది

లబ్దిదారులకు ఒక్కొక్కరికీ రూ.10లక్షలతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్

కల్యాణలక్ష్మి పథకం కింద నియోజకవర్గంలో 1,292 మందికి రూ. 51,000 చొప్పున రూ. .75,116లు 795 మంది.రూ. 100,116ల చొప్పున 4,201మందికి నియోజకవర్గంలో మొత్తం 3145 మందికి కల్యాణ లక్ష్మి ద్వారా లబ్ది చేకురింది. షాదీముబారక్ ద్వారా 3,342 మొత్తం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద మొత్తం 6,487 మంది లబ్దిదారులకు గాను రూ. 52 కోట్ల పంపిణీ చేశారు.

వైద్యంపై ప్రత్యేక దృష్టి

కొండాపూర్ ఏరియా ఆస్పత్రిని జిల్లా స్థాయి ఆస్పత్రిగా పరిగణలోకి తీసుకోవాలని దానిని కార్పొరేట్ స్థాయిలలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం కేసీఆర్ పట్టుబట్టి ప్రస్తుతం 500 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే కృషి ఎనలేనిది. ఈ ఆస్పత్రిలో కంటి పరీక్షలు, దంత వైద్యం, ఎముకలు, కీళ్ల వైద్యం, చిన్నపిల్లకు ప్రత్యేక వైద్యం, గర్భిణీస్త్రీలకు పరీక్షలు, ప్రసవాలు, సామాన్య వైద్యం, చర్మ వ్యాధులకు శస్త్ర చికిత్సలు చేయించారు. బ్లడ్ బ్యాంకు సౌక ర్యం, మల మూత్ర పరీక్షల కేంద్రం ఐసీయ లాంటి సదుపాయాలు ఏర్పాటు చేయడమైనది. ప్రస్తుతం కేసీఆర్ కిట్ ప్రారంభించాక నెలకు దాదాపు 250 ప్రస వాలు జరుగుతున్నాయి.

ఇలా ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు, మరో వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారు. అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.



క్రియాశీలకంగా ముదిరాజులు

రానున్న ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 35శాతం ఓట్లు
- ఇటీవలె ఓ ఫామ్ హౌస్‌లో ఆత్మీయ సమ్మేళనం
- భవిష్యత్ కార్యాచరణకు ప్రణాళికలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఇన్నాళ్లు ఏదో ఒక పార్టీకి కొమ్ము కాస్తూ వస్తున్న ముదిరాజ్ కులస్తులు రేపు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించనున్నారు. బీసీ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులు రాజకీయంగా తమకు సరైన గుర్తింపు లభించడం లేదనే నిరుత్సాహంలో ఉన్నారు. నేడు ఆ నిరుత్సా హాన్ని తొలగించి తమలోని ఆవేదనను, లోపాలను సరిచేసుకుంటూ రానున్న ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పావులు కదుపుతున్నారు. తమకు ఏ కు లం వ్యతిరేకం కాదని అందరితోపాటు తమ ముది రాజ్ కులస్తులను కూడా గుర్తించాలని, సమాన హ క్కులు కల్పించాలని తాపాత్రయమే తప్ప కులానికో, మతానికో, వ్యక్తులకో వ్యతిరేకం కాదని పెద్దలు చెబుతున్నారు.

అదేవిధంగా నేటి యువకుల్లో విశేషమైన చైతన్యం వచ్చి తమ హక్కులను, రావాల్సిన గుర్తింపును తెచ్చుకోవడంలో విఫలమయ్యామని అది ఇకముందు జరగదని ముందుచూపుతో ముందడుగు వేయడానికి నాంది పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కూడా ముదిరాజుల ఐక్యత అంటే ఏమిటో చూపిస్తూ వస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దాదాపు 35 శాతం ఓట్లు కలిగి ఉన్న ముదిరాజులకు కనీసం ఒక్క కార్పొరేటర్‌గా అవకాశం దక్కాలేదు. ఏ రాజకీయ పార్టీ కూడా తమను గుర్తించలేదని అవమాన భారంతో పాటు, ఆవేశంతో ఇన్నాళు ఓపికగా ఎదురు చూశారు. ఇటు కాంగ్రెస్,. బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు ఇతర ఏ రాజకీయ పార్టీ అయినా గానీ ముదిరాజులకు ఒక్క కార్పొరేట్ సీట్ ఇవ్వకపోవడం గమనార్హం.


గతంలో నియోజకవర్గ పునర్విభజనలో భాగం గా ఖైరతాబాద్ నుంచి విడిపోయి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏర్పడ్డాక కొండాపూర్ డివిజన్ నుండి ఒక్క రవీందర్ ముదిరాజ్ మాత్రమే కార్పొ రేటర్‌గా గెలుపొందాడు. అప్పుడు 4 డివిజన్‌లు ఉం డగా అనంతరం 10 డివిజన్లకు విస్తరించారు. ఆ పది డివిజన్‌లలో టీడీపీ నుంచి ఒక్క మోహన్ ముదిరాజ్‌కు మాత్రమే మియాపూర్ డివిజన్ నుంచి అవకాశం దక్కింది. కానీ అప్పుడున్న రాజకీయ పరిస్థితుల వల్ల ఓటమిపాలయ్యాడు. గత ఓటమి నుండి గుణపాఠం నేర్చుకున్న ముదిరాజులు అనంతరం జరిగిన కార్పొరేట్ ఎలక్షన్‌లలో కొందరు టికెట్లు ఆశించి భంగపడ్డారు. అదే కోపంతో తమకు టైం వస్తుందని ఇన్నాళు వేచి చూశారు. అనుకున్న టై ం రానే వచ్చింది. ఇప్పుడు తమ సత్తా ఏంటో చాటా లని కతనిచ్చేయంతో తమలో ఉన్న చిన్న చిన్న మనస్పర్ధలను పక్కనపెట్టి నియోజకవర్గంలోని పది డివిజన్‌ల ముదిరాజ్ కులస్తులంతా ఏకమై ఇటీవల సంగారెడ్డిలోని ఓ ఫామ్ హౌస్‌లో ఆత్మీయ సమ్మేళ నం ఏర్పాటు చేసుకొని తమ కార్యాచరణ రూపొందిం చారు. ఆ కార్యాచరణ ప్రకారం డివిజన్ స్థాయిలో తమ కులస్తులు ఎటు జారిపోకుండా డివిజన్ కమి టీలు, బస్తీ కమిటీలు వేసి ఒక్కదాటిపైకి తీసుకురా వాలని కృత నిశ్చయంతో సమిష్టి నిర్ణయం తీసుకొను న్నారు. యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని నిర్ణహించుకున్నట్లు కులపెద్దలు తెలిపా రు. అన్ని పార్టీల నుండి పోటీ చేసి తమ ఐక్యమత్యా న్ని, శక్తిని చూపెడతామని అంటున్నారు. ఏ రాజకీయ పార్టీ ఎంత ప్రాధాన్యత ఇస్తారో వేచి చూడాలి.



అధికార పార్టీ వారి కబ్జాలకు అంతే లేదు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అధికార పార్టీ వారు చేస్తున్న కబ్జాలకు అంతేలేకుండా పోయిందని, బినామీల పేరుతో ప్రభుత్వ స్థలాలను, చెరువు శిఖం స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టి అందిన కాడికి దోచుకున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే మొవ్వా సత్యనారాయణ అన్నారు. 'మన నియోజకవర్గం-మన శేరిలింగంపల్లి' కార్యక్రమంలో భాగంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



- రానున్న ఎన్నికల్లో వాటన్నిటినీ ప్రజల ముందు ఉంచుతాం
- బీజేపీ నేత మొవ్వా సత్యనారాయణ

ప్రజలు నమ్మి రెండుసార్లు అధికారం కట్టబెడితే ప్రజల ఆశలను, ఆశయాలను వమ్ము చేసి అందిన కాడికి దోచుకుని పబ్బం గడుపుకుంటున్న అధికార పార్టీకి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. అధికారం ఉందని అహంకారంతో అధికారుల ను తనకు అనుకూలంగా పని చేయించుకుంటూ వారికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తుల ఓట్లను తొలగిస్తూ ఎలాగైనా ఈసారి కూడా గట్టిక్కాలనే కుట్రలు పన్నుతున్నారని, కానీ ఆ ఆటలు ఇక సాగవు అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటన్నిటిని తుంగలో తొక్కారు. స్థానిక ఎమ్మెల్యే శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి రూ.9,000 కోట్లు తెచ్చామని చెప్తున్నారని, వాటితో ఎక్కడెక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఇప్పటివరకు నియోజకవర్గ అభివృద్ధికి తెచ్చిన నిధులు ఎన్ని ? వాటిలో ఖర్చుపెట్టిన నిధులు ఎన్ని? అని ప్రశ్నించారు. అధికార పార్టీ వారికి పత్రికా ముఖంగా కొన్ని ప్రశ్నలు వేస్తున్నానని వాటికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు అధికారంలోకి రాకముందు ఉన్న చెరువుల సంఖ్య ఎంత ? వాటి విస్తీర్ణం ఎంత ? ప్రస్తుతం ఎన్ని చెరువులు ఉన్నాయి, ఎంత విస్తీర్ణంలో ఉన్నాయని ప్రశ్నించారు. ఎన్ని చెరువులను సుందరీకరిం చారని, ఎన్ని చెరువులను అభివృద్ధి చేశారని వాటిని ప్రజలకు చూపించాలని కోరారు. ఎఫ్‌టీఎల్ హద్దులను తొలగించి కబ్జా చేస్తూ వీరే సొంతంగా వీటి విస్తీర్ణం ఇంతే అని అద్దులు నిర్ణయించడం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు వాటాలిచ్చి కబ్జాదారులు ఒక గ్రూపుగా ఏర్పడి వారికి అనుకూలంగా మార్చుకొని కబ్జాలు చేసి అందిన కాడికి దండుకున్నారని, వీరి అధికార ఆ హంకారానికి పరాకాష్ట అని ఆరోపించారు.

నియోజకవర్గంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో మౌలిక వసతులు ఎన్ని ఉన్నాయి ? బాత్‌రూంలు ఉన్నాయా, మౌలిక వసతులు ఉన్నాయా అని ఏనాడైనా పట్టించుకున్నారా అని నిలదీశారు. బస్తీలలో డ్రయినేజీ వ్యవస్థను ఎందుకు మెరుగుపరచలేదని, రోడ్లు ఎందుకు వేయలేదని, అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రం మేలు చేసే విధంగా రోడ్లు వేసుకున్నారనీ, డ్రయినేజీ సిస్టం అభివృద్ధి చేసుకున్నారని ఆరోపించారు. వీరి అక్రమాలను ప్రశ్నించిన వారిపై వీరికి అనుకూలంగా లేని వారిపై దరిజనులకు పాల్పడుతూ బెదిరింపులకు దిగుతున్నారని, ఇది మంచి పరిణామం కాదని, రాబోయే రోజులలో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, గడ్డు పరిస్థితులను అధికార పార్టీ వాళ్ళు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు ఒకటికి రెండుసార్లు ఓటరు లిస్టులో తమ పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని, ప్రజలు పూర్తి అవగాహనతో మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కలిసికట్టుగా తారతమ్య భేదాలు లేకుండా పనిచేస్తామని తెలిపారు

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి :
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొవ్వా సత్యనారాయణ

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఎక్కువ పోలైన ఓటింగ్ శాతం 44 శాతం మాత్రమే, గత మూడు సార్లు ఎన్నికలు జరగగా ఒక్కసారి కూడా 50 శాతం ఓటింగ్ జరగకపోవడం బాధాకరం అన్నారు. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులు బాగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఓటు వేస్తే నాకేం వస్తుంది అనేది కాకుండా కొందరు మంచి వ్యక్తులను అసెంబ్లీకి గాని, పార్లమెంటుకు గాని పంపించామనే సంతృప్తి ఉంటుందన్నారు. ఎక్కువ శాతం ఓట్లు వచ్చిన వ్యక్తి 50 శాతం లోపల ఉన్నటువంటి వ్యక్తులు డిసైడ్ చేసిన వ్యక్తి ఎమ్మెల్యే అవుతున్నాడు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకొని, ఓటర్ లిస్టులో తమ పేర్లు ఉన్నాయో లేవో ఒకటికి రెండుసార్లు సరిచేసుకోవాలని కోరారు. పేదవారు ఉండే బస్తీలలో 90 శాతం ఓటింగ్ జరిగితే, చదువుకున్న వారు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కార్పొరేట్ వ్యక్తులు ఉండే ప్రాంతాల్లో కేవలం 20 శాతం పోలవుతున్నాయని, దీన్ని వంద శాతం పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.



సామాజిక స్పృహ ఉన్న ప్రతీ పౌరునికి నా విజ్ఞప్తి :

ఈ రోజు రాజకీయాలు అవినీతిమయమై దేశంలో గాని రాష్ట్రంలో గాని ప్రభుత్వానికి మనం టాక్స్‌ల రూపంలో మనం చెల్లించే మొత్తంలో 40 శాతం కూడా ఈ సమాజానికి ఉపయోగపడట్లేదు. ఒక 20 శాతం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రజాధనం వృథా అవుతుందని 40 శాతం కమీషన్ల రూపంలో రాజకీయ నాయకులు గాని, అధికారులు గాని, మధ్యవర్తులు గాని మింగేస్తున్నారని ఆరోపించారు. ఈ విధంగా మనం కనీసం మన ఓటు రూపంలో అయినా మార్పు కోసం ప్రయత్నం చేయకపోతే ఎప్పటికీ మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉంటుంది కానీ అభివృద్ధి చెందిన జాబితాలోకి వెళ్లలేకపోతున్నామన్నారు. ఇదే అదునుగా రాజకీయ నాయకులు అందరూ డబ్బులు సంపాదిస్తేనే, డబ్బులు ఖర్చు పెడితేనే ఎలక్షన్స్ లో గెలుస్తామని ఒక ధోరణిలో ఉంటున్నారని తెలిపారు. అధికారం చేజిక్కించుకున్నప్పటినుండి కబ్జాల రూపంలో, సెటిల్మెంట్‌ల రూపంలో డబ్బులు సంపాదిస్తున్నార ఆరోపించారు. ఎవరైతే సామాజిక స్పృహలేని నిరక్షరాశులయినటువంటి పేదవారు రూ.1000, రూ.2000లకు, మద్యానికి, మాంసానికి కక్కుర్తి పడి భావి భారత పౌరుల జీవితాన్ని పణంగా పెట్టి ఓట్లు అమ్ముకునే దుస్థితిలో మనం ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సామాజిక స్పృహ ఉన్న చదువుకున్న వ్యక్తులు అందరు కూడా ఓటు వేయడానికి ముందుకు వచ్చి కొంతమందినైనా మంచి వాళ్లను గెలిపించాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తూ, ప్రతి ఒక్కరూ నోటు నమోదు చేసుకొని ఓటింగ్‌లో పాల్గొనాలని మొవ్వా సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

'అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలి'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాష్ట్రంలోనే అత్యంత ధనిక, ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గం శేరిలింగంపల్లి నియోజకవర్గం. జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థలతో పాటు, ఇంటర్ నేషనల్ స్కూల్, కాలేజీలు, హెూటల్స్ నిలయమైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శిల్పారామం, దుర్గం చెరువు, కేబుల్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ రోడ్లతో పాటు పెద్దపెద్ద అంతర్జాతీయ వైద్యసేవలు అందించేందుకు హాస్పిటల్స్ అందుబాటులో కొలువై ఉన్నాయి. కానీ ఏం లాభం. ఒకవైపు మంచి నూనె చల్లిపోతే ఎత్తుకునేంత నీటుగా అద్దంలా మెరిసే రోడ్లు. మరోవైపు గుంతలమయంతో, డ్రయినేజీ నీరు ప్రవాహంతో కంపు కొట్టే గల్లీలు మరోవైపు. కేవలం జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కంపెనీలకు వెళ్లే రోడ్లను మాత్రమే అద్దంలా తీర్చిదిద్దారు. కానీ పేదలు నివసించే గల్లీలను మాత్రం



పట్టించుకోవడం లేదని స్థానికులు నాయకులపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటివరకు వేలకోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు వాటి నిధులు శిలాఫలకాలపై మాత్రమే కనిపించడానికి పరిమితం అయ్యాయని, కబ్జాలు, ఆక్రమణలు పెరిగిపోయాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అభివృద్ధి పేరుతో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అనేక చెరువులు, కుంటలు కనుమరుగయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వాగులు వంతెనలు పొంగిపొర్లి అపారమైన ఆస్తి నష్టం జరిగింది. కానీ శేరిలింగంపల్లిలోని గంగారం పెద్ద చెరువు, మియాపూర్ పటేల్ చెరువు, మాదాపూర్, ఖానామెట్ చెరువులల్లో చుక్క నీరు రాకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారాయి. చేపట్టిన లక్ష్యం మంచిదే అయినప్పటికీ, ఆచరణలో మాత్రం విరుద్ధంగా చేపట్టడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని పర్యావరణ నిపుణులు ధ్వజమెత్తుతున్నారు.

ఒకప్పుడు మాదాపూర్, గచ్చిబౌలి, నానక్రామ్ గూడ ప్రాంతాలు పల్లెటూరి వాతావరణంతో మారుమూల ప్రాంతాన్ని తలపించేది, కానీ ఇప్పుడు జాతీయ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థలతో పాటు, పెద్ద పెద్ద కార్పొరేట్ ప్రధాన కార్యాలయాలు, హెూటల్లు, ఆస్పత్రులు, రావడంతో పూర్తిగా విదేశీ తరహాలో రూపాంతరం చెందింది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడం కోసం అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మించడంతో పాటు, లింక్ రోడ్లను అభివృద్ధి చేశారు. దీంతో ప్రపంచ పటంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రత్యేక గుర్తింపును సాధించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముందు ముందు మరిన్ని పేరు పోసిన కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని కంపెనీల ప్రతినిధులు సర్వేలు చెప్తున్నాయి. అయితే పేద బస్తీలు నివసించే ప్రాంతాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణాలు అని తేడా చూడకుండా అన్ని ప్రాంతాలను సమ దృష్టితో అభివృద్ధి చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

ఎవరికి వారే యమునా తీరే..

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వింత పరిస్థితి
- అన్ని పార్టీల్లోనూ పోటీకి సిద్ధం
- బరిలో కీలక నేతలు








సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ పరిణామాలు రంజుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని పాత నాయకులు, కొత్త బిచ్చగాళ్లు ఎమ్మెల్యే టికెట్ కోసం పడరాని పాట్లు పడుతూ పార్టీలో కాస్త పేరు ప్రఖ్యాతలు ఉన్న వారి మన్ననలు పొందాలని, వారి దయ దక్షిణ్యాల కోసం వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఖైరతాబాద్ నియోజకవర్గంలో అంతర్భాగంగా ఉన్న శేరిలింగంపల్లి 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఉద్యమ పార్టీగా ఉన్న బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్), టీడీపీలు కలిసి పోటీ చేశాయి. అప్పుడే కొత్తగా పుట్టుకొచ్చిన ప్రజారాజ్యం పార్టీ, లోక్‌సత్తా పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో నిలిచాయి. ఆ ఎన్నికల కంటే ముందు బలంగా ఉన్న టీడీపీ లోక్‌సత్తాకు, ప్రజారాజ్యం పార్టీకి, టీడీపీ, బీఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు చీలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపొందింది.

అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ లోక్ సత్తా పార్టీలు కనుమరుగవగా టీడీపీ గెలుపొందింది. అనంతరం జరిగిన కార్పొరేట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని మెల్లిమెల్లిగా కోల్పోతూ వచ్చింది. మెల్లిమెల్లిగా పుంజుకున్న బీజేపీ పార్టీ కాంగ్రెస్ స్థానాన్ని ఆక్రమించుకుం దనే చెప్పాలి. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు బీఆర్ఎస్‌లోకి వెళ్ళగా మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, అతని కుమారుడు రవికుమార్‌యాదవ్, తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీలో చేరారు.


ఖైరతాబాద్ నియోజకవర్గ నుంచి ప్రాతినిధ్యం వహించిన పీజేఆర్ అనుచరుడిగా ఉన్న జెరిపేటి జైపాల్‌తోపాటు మరికొందరు యువ నాయకులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఇటీవల భారత్ జోడోయాత్రలో అన్నీ తానై ఏర్పాట్లు చూసుకున్న జెరిపేటి జైపాల్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అప్పటి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటూ వెళ్తున్నారు. మరోవైపు స్థానికేతరుడైన సత్యనారాయణరావు అనే వ్యక్తి కూడా కొనసాగుతున్నాడు. కాగా ఈ మధ్యనే ఇతర పార్టీ నుంచి వచ్చిన ఓ వ్యక్తి తాను ఎమ్మెల్యే అభ్యర్థిని అంటూ సొంత డబ్బా కొట్టుకుం టూ తిరుగుతున్నాడం టూ పాతతరం కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పుడొచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి అంటే ఎప్పటి నుంచో కాంగ్రెస్ జెండా మోసిన తామేమిటనీ ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ లోపాలను ఎత్తిచూపడంలోనూ ప్రణాళిక లేకపోవడం వారిలోని నాయకత్వ లోపాన్ని వారే బహిర్గతం చేసుకుంటున్నారు. వారిలోని అంతర్గత కుమ్ములాటల తో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో ఎవరికి అర్థం కావడం లేదని సదరు కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయం వ్యక్తం చేస్తున్నారు.

ఇక బీజేపీ నుంచి గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన గజ్జల యోగానంద్ తన పంతన తాను కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారు. 2009 ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీచేసిన మువ్వా సత్యనారాయణ అనంతరం బీఆర్ఎస్‌లో చేరి, అక్కడి నుంచి బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆ పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా తాను కూడా ఎమ్మెల్యే రేసులో ఉన్నానంటూ ప్రజల మధ్యకు వెళ్తున్నారు. ఇక్కడ ఎంఐఎం, బీఎస్పీ, ఇతర చిన్న పార్టీలు ప్రభావం చూపలేకపోతున్నాయనీ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే గాంధీ ఉండగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ప్రముఖ బిల్డర్ బండి రమేష్ తాను సైతం అంటూ ఎమ్మెల్యే రేసులో దూసుకుపోతున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి టీడీపీలో కొనసాగుతున్న కట్ట వెంకటేష్‌గౌడ్ టీడీపీ తరఫున ఎమ్మెల్యే రేసులో ఉన్నారు. కాగా కమ్మ సామాజిక వర్గం, సినీ తారల గ్లామర్, పాత క్యాడర్ తనకు అండగా నిలుస్తారని వెంకటేష్‌గౌడ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా మరికొన్ని రోజుల్లో ఎవరి చరిష్మా ఏంటో తేలిపోనుందని కార్యకర్తలు ఓటర్లు చర్చించుకుంటున్నారు.

సెటిలర్స్ ఓట్లే కీ రోల్

- సామాజిక అంశాల దృష్ట్యా అభ్యర్థుల ఖరారు
- బీఆర్ఎస్‌ను అనుసరించనున్న కాంగ్రెస్, బీజేపీ
- సెటిలర్స్ ఓటర్ల చుట్టే శేరిలింగంపల్లి నియోజకవర్గం రాజకీయం
- రాబోయే ఎన్నికల దృష్ట్యా కుల, మత సమీకరణలు
- రసవత్తరంగా మారనున్న శేరిలింగంపల్లి రాజకీయం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కుల,మత, ప్రాంతీయ సమీకరణాల చుట్టు రాజకీయాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేసిన రాజకీయ పార్టీలు ప్రాంతీయ, కుల సమీకరణాలను బేస్ చేసుకుని అభ్యర్థులను ప్రకటించాయి. ఇతర పార్టీలు కూడా ఇదే ఫార్ములను అనుసరించేందుకు ఆలోచన చేస్తున్నాయి. మత, ప్రాంతీయత ఓట్లను చూసి బీజేపీ అభ్యర్థిని ఎంపిక చేయనున్నది. సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అభ్యర్థిని నిలిపేందుకు అన్వేషణ మొదలు పెట్టింది. ఇలా అసెంబ్లీ ఎన్నికలు మొత్తం కుల, మత, ప్రాంతీయత చూట్టే తిరగనున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపోటములను నిర్దేశించే సెటిలర్ల ఓటర్ల చేతిలో శేరిలింగంపల్లి నియోజవకర్గం భవితవ్యం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలకు ప్రత్యేకత ఉంది. ఇక్కడ స్థానిక ఓటర్లకు సమానంగా సెటిలర్స్ ఓట్లు ఉండటంతో ఇక్కడ గెలుపోటములు అంచనాలు వేయడం అంత సులభమైన పనికాదు. ఈ ప్రాంతంలో ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్ రంగాలో పనిచేస్తున్న వారు ఎక్కువగా ఉంటారు. రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న వారిలో 60 శాతం మంది ఉత్తర భారత దేశానికి చెందిన రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. దీనికి తోడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర నుంచి వలస వచ్చిన వారు ఎక్కువ మంది ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారు. వీరి ఓట్లు.. స్థానికంగా ఉన్నవారితో పోల్చితే తక్కువేమి కావు. ఇక్కడ అభ్యర్థుల గెలుపు, ఓటములు సామాజిక, ప్రాంతీయ ఆంశాలపై ఉంటాయి. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రాంతాలకు చెందినవారు ఎక్కువగా ఇక్కడ స్థిరపడ్డారు. ఈ ప్రాంతానికి చెందిన వారంతా మత రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వీరి ఓటు బ్యాంక్ కొంత బీజేపీకి పనిచేస్తుంది.

సామాజిక అంశాలే కీలకం

ఈ ప్రాంతంలో సామాజిక అంశాలు ఎన్నికల్లో కిలక పాత్ర పోషిస్తాయి. ఇక్కడ ఎక్కువగా ఆంధ్ర సెటిలర్స్ ఉంటారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉంటారు. అయితే ఇక్కడ కమ్మ సామాజిక వర్గం అభ్యర్థి బరిలో నిలిపితే .. పార్టీలను పక్కన పెట్టి ఆ సామాజిక వర్గానికి పనిచేస్తారు. దీంతో ఈ ప్రాంతంలో సామాజిక అంశానికి ఆయా పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ కమ్మ సామాజిక వర్గానికి చెందిన అరికపూడి గాంధీకి టికెట్ ఇచ్చి.. కమ్మ సామాజిక వర్గాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. అయితే కాంగ్రెస్ పార్టీ కూడా ఏమీ తీసిపోలేదు.. సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకుని బీసీకి టికెట్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. మూదిరాజ్, గౌడ, సామాజిక వర్గాలు ఎక్కువగా ఉన్నాయి. వారి ఓటు బ్యాంక్‌ను క్యాచ్ చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. ఏదిఏమైనా శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికలు కుల, మత, ప్రాంతీయత సమీకరణాలతో కొనసాగనున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అందాల నగరం

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కువ ప్రాంతం అర్బన్ ప్రాంతం ముఖ్యంగా ఐటీ కారిడార్‌తో ఉంటుంది. హైటెక్‌సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, సైబరాబాద్ ప్రాంతాల్లో ఐటీ విస్తరించింది. దీంతో పాటు పర్యటక ప్రాంతాలు చాలా ఉన్నాయి.










కబ్జాదారులను తరిమికొడతాం

- స్థానిక యువకుడిగా బీసీ బిడ్డగా ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్ యువ నాయకులు రఘునాథ్ యాదవ్

పదేండ్లుగా అధికార బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కబ్జాలు పెరిగిపో యాయని, ప్రజలు దోపిడికి గురవుతున్నారని, తాము అధికారంలోకి వస్తే కబ్జాదారులను తరిమికొట్టి ప్రజలకు సేవ చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకులు మారబోయిన రఘునాథ్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజవకర్గంపై నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు..

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



ఆంధ్ర ప్రాంత వలసవాదులతో మొత్తం ప్రభుత్వ భూములన్నీ, శిఖం పోరంబోకు భూములన్ని టిని వారి సామాజిక వర్గానికి లబ్ది చేకూర్చేలా అధికారం చెలాయిస్తున్న అధికార పార్టీ వారికి రానున్న ఎన్నికల్లో ఒక స్థానికుడిగా, బీసీ చదువుకున్న యువకుడిగా చెప్తామని ఆయన అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంలో లేరని, ప్రజలను మోసం చేస్తూ, వంచనకు గురి చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి అంటే స్కైవేలు, ఫ్లై ఓవర్లు, భవంతులు కావని ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే తన సామాజిక వర్గం కోసం, వారికి ఆర్థిక అభివృద్ధి చేకూర్చడం కోసమే తప్ప, పనిచేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ప్రజా శ్రేయస్సుకు ఉపయోగపడే మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరికీ అభివృద్ధి ఫలాలు అందే విధంగా చూస్తామన్నారు. అధిష్టానం సూచన మేరకు అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. యాదవ సామాజిక వర్గం అణచివేతకు గురవుతుందని, రాజకీయంగా, ఆర్థికంగా సరైన గుర్తింపు లభించడం లేదని, నాయకత్వ కొరతను తీర్చి అందరికీ న్యాయం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

చిన్నప్పటి నుంచే తనకు రాజకీయాలంటే ఇష్టమని, ప్రజలే తన దేవుళ్ళుగా, సామాజిక అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం భగత్‌సింగ్, బాబాసాహెబ్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, స్వామి వివేకానందలను ఆదర్శంగా తీసుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తిని కలుస్తూ, స్పష్టమైన సేవా దక్పథంతో ముందుకు సాగుతానన్నారు. తాను బలంగా నమ్ము కున్న తన స్నేహితులు, అభిమానులు, శ్రే యోభిలాషులు, యువకులు, చదువుకున్న మేధావులు తనకు అండగా ఉన్నారన్న ధీమాతో, ఎవరికి భయపడకుండా ప్రజల మధ్యకు వెళ్తున్నామన్నారు. సొంత లాభాపేక్షను చూ సుకోకుండా, రఘునాథ్ ఫౌండేషన్ తరపున ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం ఉచితంగా అందేలా చూస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 15,000 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా అందజేశామని తెలిపారు. తమ కాంగ్రెస్ పార్టీకి ఏ పార్టీ పోటీ ఇవ్వదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ నామమాత్రం పోటీ ఇవ్వగా, బీజేపీ, టీడీపీలు తర్వాతి స్థానాల్లో ఉంటాయన్నారు. అధికార పార్టీ దొంగల ముఠాకు తగిన బుద్ధి చెప్పి, వారు చేసిన కబ్జాలను, ఆక్రమణలను తిరిగి స్వాధీనం చేసుకొని వారి అహంకారాన్ని దెబ్బతీస్తామన్నారు.

అధికార పార్టీకి అభద్రతా భావం మొదలైంది

తాను కాంగ్రెస్ పార్టీ నుంచి రంగంలోకి దిగగానే అధికార పార్టీ వారికి ఓడిపోతామనే భయంతో అభద్రతాభావం మొదలైందని రాఘునాథ్‌యాదవ్ అన్నారు. దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వారు చేసిన అక్రమాలు అన్నింటిని ప్రజల ముందు ఉంచితే వారే తగిన తీర్పు చెప్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆచితూచి అడుగులు వేస్తూ మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు ఏం కావాలో తమకు తెలుసని, వారి అంచనాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.



ప్రజా సమస్యలే ఏజెండా



ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేనున్నానంటాడు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు. సమస్యను పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తున్నాడు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. నిత్యం ప్రజల్లో ఉండి వారికి అండగా ఉంటాడు. కాలనీల్లో పాదయాత్రలు చేస్తూ వారి సమస్యలు తెలుసుకుంటాడు. వాటి పరిష్కారం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తాడు. అతనే బీజేపీ నేత గజ్జల మోగానంద్. శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఆయనపై నవతెలంగాణ కథనం.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

- సమస్యల పరిష్కారమే ధ్యేయం
- నిత్యం ప్రజలతోనే ప్రమాణం
- కాలనీల్లో పాదయాత్రతో ప్రజల్లోకి..
- ముందుకు సాగుతున్న గజ్జల యోగానంద్
- ప్రజానేతగా ప్రత్యేక గుర్తింపు

'మీ సమస్య-మా పరిష్కారం' అంటూ ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నియోజ కవర్గంలోని ప్రతి డివిజన్, బస్తీలలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. చెరువుల పరిరక్షణ పేరుతో వాటిని కబ్జా కాకుండా ప్రత్యేక కార్యాచరణతో నియో జకవర్గ పరిధిలోని అన్ని చెరువులను పరిశీలిం చారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచిన వారికి జీవై



ఫౌండేషన్ తరపున ఆర్థిక చేయూతను అందిస్తూ వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదగాలని, మహిళా సాధికారత పేరుతో వివిధ రంగాల్లో వారికి శిక్షణ ఇస్తూ వ్యాపార రంగంలో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నారు. యువతకు స్వయం ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు.

గత 2018 ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యేగా గజ్జల యోగానంద్ పోటీ చేశారు. అప్పటి నుంచి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారం చూపెడుతున్నారు. పార్టీ పరంగాను, వ్యక్తిగతంగానూ ఎవరికి ఏ ఆపద వచ్చినా సహాయ, సహ కారాలు అందిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని డివిజ న్‌లో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతలు చూస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన, ఏ ప్రాంతంలో ఏ సమస్య వచ్చినా వెంటనే అక్కడికి చేరుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశ చర్యలు చేపడుతున్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పచెప్పినా దాన్ని దిగ్విజయం చేస్తూ అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పూర్తి చేస్తున్నారు. పార్టీలో అందరినీ కలుపుకొని పోతూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. జీవై ఫౌండేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల వ్యక్తులు రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం : యోగానంద్

ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం. అందుకే నిత్యం ప్రజల్లో ఉంటాను. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి. కాలనీల్లో నెలకొన్న సమస్యలపై పాదయాత్ర చేస్తున్నారు. కాలనీల్లో పర్యటించినప్పుడు ప్రజలు అనేక సమస్యలు మా దృష్టికి తీసుకొస్తున్నారు. వాటి పరిష్కారం కోసం మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. నియోజవకర్గంలో అభివృద్ధి కుంటుపడింది. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతాం. తప్పకుండా రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తా. నియోజకవర్గంను అన్నిరంగాల్లో అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్తా.








దూసుకుపోతున్న బండి

- తనదైన శైలిలో ప్రజల ముందుకు
- సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి..
- పేదల గుండెల్లో చెరగని ముద్ర



సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న కొద్ది శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎలాగైనా తన బలాన్ని నిరూపించడం కోసం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ తనదైన శైలిలో దూసుకుపో తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు బండి రమేష్. పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు అందజేస్తూ ఎవరికి ఏ సాయం కావాలన్నా తానున్ననంటూ ప్రజలకు భరోసాన్ని కల్పిస్తూ నిత్యం వారి మధ్యనే తిరుగుతూ ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గత 2009 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి 30 వేల ఓట్లు సాధించారు. అప్పుడున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కొత్తగా పుట్టుకొచ్చిన ప్రజారాజ్యం పార్టీ కొంతమేర ఆయనకు ఉపయోగపడినా వ్యక్తి గతంగానే ఎక్కువ ఓట్లు సంపాదించారు. అనంతరం రాజకీయ పరిణామాలు నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఒకవైపు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగాఉంటూనే ఎక్కడ ఏ ఉప ఎన్నిక వచ్చినా అక్కడ తన సేవలు విని యోగిస్తూ పార్టీ ఎదుగుదలకు, అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు. అయితే ఎలాగైనా ఎమ్మెల్యేగా నిలబడాలన్నదే తన ఏకైక లక్ష్యం అంటూ ఈసారి బరిలో దిగారు. ఒకవైపు సిట్టింగ్ ఎమ్మెల్యే గాంధీ, మరోవైపు బండి రమేష్ టికెట్ రేసులో 'నువ్వా-నేనా' అంటూ పోటీ పడుతున్నారు. ఒకే సామాజిక వర్గం కలిగిన ఇద్దరు వ్యక్తులు బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉండడంతో ఇద్దరినీ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.



బండి రమేష్ చివరి వరకు పోటీలో ఉంటారా లేదా అధిష్టాన వర్గం నచ్చచెప్పితే తన ప్రయత్నాన్ని విరమించుకుంటారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. విరమించేది లేదు.. టికెట్ తనకే అంటూ గట్టిగా తన అనుచరుల వద్ద బండి రమేష్ చెబుతున్నారు.

జాతీయ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ సంస్థలతో పాటు పెద్ద పెద్ద హోటల్లు, పర్యాటక కేంద్రాలు, అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాలు కొలువుదీరిన హైటెక్ సిటీ ప్రాంతంలో ఏ వ్యక్తి ప్రాతినిధ్యం వహించినా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సహజంగానే ఎమ్మెల్యేగా నిలబడాలని ప్రతి రాజకీయ నాయకుడికి ఒక కలగానే ఉంటుంది. చివరి వరకు బీఆర్ఎస్ నుంచి టికెట్ కోసం ప్రయత్నించినా, చివరి నిమిషంలో టికెట్ రాకపోతే కాంగ్రెస్ నుంచి పోటీ చేసేది మాత్రం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల మీద తనకు పూర్తి విశ్వాసం ఉందని, టికెట్ తనకే దక్కుతుందని బండి రమేష్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తన మార్క్ రాజకీయం చూపిస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల నాయకుడిగా వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.



టీడీపీకి పూర్వ వైభవం తేస్తా

ఒకప్పుడు టీడీపీ పార్టీకి కంచుకోటగా ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మళ్లీ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని నియోజకవర్గ ఇన్‌చార్జి కట్ట వెంకటేష్‌గౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ట్రేడ్ యూనియన్ నాయకునిగా తాను ప్రస్థానం ప్రారంభించి, కార్మిక నాయకునిగా యాజమాన్యాలతో పోరాటం చేసి కొన్ని వేల మంది కార్మికులకు న్యాయం జరిగేందుకు కృషి చేశానని తెలిపారు. అభివృద్ధికి, ఎదుగుదలకు తన వంతు పాత్ర పోషిస్తూ వచ్చానని తెలిపారు. శేరిలింగంపల్లిలో పార్టీ పరిస్థితులు, రాబోయే ఎన్నికల నేపథ్యంలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



- అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం జరిగేది టీడీపీ పార్టీలోనే..
- పక్కాత ప్రణాళికతో ప్రజల ముందుకు...
- టీడీపీకి బలమైన ఓటు బ్యాంక్ ఉంది
- నియోజకవర్గ ఇన్‌చార్జి కట్ట వెంకటేష్‌గౌడ్

1984లో తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీలో చేరినట్టు తెలిపారు. బీహెచ్ఇఎల్ కంపెనీలో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేస్తూ 1990 నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు ట్రేడ్ యూనియన్ నాయకునిగా గెలుపొందేనని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు కోసం అనునిత్యం పనిచేస్తానన్నారు. లడ్డారంలోని స్పిన్నింగ్ మిల్‌లో, దౌల్తాబాద్‌లోని లోటస్ కంపెనీలో, పాశమైలారంలోని కిర్బీ కంపెనీలో, ఏషియన్ పెయింట్ కంపెనీలో కార్మికుల పక్షాన నిలబడి వారికి రావాల్సిన వేతనాలను ఇప్పించినట్టు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు తనపై నమ్మకం ఉంచి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కుల మత వర్గ, ప్రాంత భేదాలు లేకుండా అందరినీ కలుపుకొని పోతూ త్వరలోనే నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభిస్తానని తెలిపారు. ఇప్పటివరకు ఐదు డివిజన్‌లో డివిజన్ కమిటీలను వేసామని, త్వరలోనే మిగతా డివిజన్‌లో కమిటీలను పూర్తి చేసి, బూత్ కమిటీలను కూడా వేస్తామన్నారు.

పక్క ప్రణాళికతో ప్రజల ముందుకు...

పక్కా ప్రణాళికతో తెలుగుదేశం పార్టీ ఎజెండాను ప్రజల ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఇప్పటికే 'గడపగడపకూ బొట్టు' అనే కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడుదేనని చెప్పారు. ఆ అభివృద్ధిని చూసి వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని మినీ ఇండియాగా మారిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరవేయడానికి నాయకులు కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

ఆహ్లాదకరంగా ఫారెస్ట్ ట్రెక్ పార్క్

రూ.7.38 కోట్ల వ్యయంతో 256 ఎకరాల్లో విస్తీర్ణం

ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం

చిల్కూర్ ఫారెస్ట్ బ్లాక్ పరిధిలో మంచిరేవులలో ఏర్పాటు

రంగారెడ్డి జిల్లా చిల్కూర్ ఫారెస్ట్ బ్లాక్ పరిధిలో మంచిరేవులలో రూ. 7.38 కోట్ల వ్యయంతో 256 ఎకరాల వీస్తీర్ణంలో ఫారెస్ట్ ట్రెక్ పార్క్‌ను నిర్మించారు. అర్బన్ లంగ్ స్పేస్‌లో భాగంగా మానసిక ఉల్లాసం, ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు సరికొత్త థీమ్‌తో అభివృద్ధి చేశారు. ఈ పార్క్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగర ఆకాశ హర్మ్యాలను వీక్షించేలా ఏర్పాటు చేసిన వాచ్ టవర్ ఈ పార్క్‌లో అదనపు ఆకర్షణగా నిలువనుంది. ఈ పార్కులో గజీబో, వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్, రాక్ పెయింటింగ్, ఓపెన్ జిమ్, అంఫి థియేటర్, వాటర్ ఫాల్, తదితర సదుపాయాలు కల్పించారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి





109 అర్బన్ ఫారెస్ట్ పార్కులకు గాను ఇప్పటివరకు 73 పార్కులు అందుబాటులోకి వచ్చాయి. 74 వ పార్కును ఇవాళ ప్రారంభించుకున్నాం.

ఫారెస్ట్ ట్రెక్ పార్కు

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం చిల్కూరు రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్‌లో 256 ఎకరాల విస్తీర్ణంలో ఫారెస్ట్ ట్రెక్ పార్కును తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది. గతంలో ప్రాంతాన్ని భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలకు డంపింగ్ గ్రౌండ్‌గా ఉపయోగించారు. పశువుల మేతకు వనరుగా వాడుకున్నారు. జీవసంబంధమైన ఒత్తిడితో ఈ నేల తన స్వాభావిక గుణాన్ని కోల్పోయి తీవ్రమైన కలుపు సమస్యను ఎదుర్కొన్నది.

ఈ ప్రాంత భౌగోళిక స్వరూపం ట్రెక్కింగ్‌కు అనుకూలంగా ఉండటంతో 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' కాన్సెప్ట్ ద్వారా ఈ ప్రాంతాన్ని ట్రెక్కింగ్‌కు అనుకూలంగా తీర్చిదిద్దారు.

పార్క్ ప్రత్యేకతలు :

విస్తీర్ణం : 256 ఎకరాలు
వ్యయం : రూ. 7.38 కొట్లు
పొడవు : 5.6 కి. మీ.
మొక్కలు : 50 వేల రకాలు
ట్రెక్కింగ్ ట్రాక్ : 2 కి. మీ.
వాకింగ్ ట్రాక్: 4 కి. మీ.

అటవీ సంరక్షణ, పునర్జీవన కార్యక్రమాలు :

హెచ్ఎండీఏ, అటవీ శాఖ కలిసి 5.6 కి.మీ చుట్టుకొలతతో దాదాపు 4.5 కి.మీ గోడను నిర్మించాయి.

నిర్మాణ వ్యర్థాలను తొలగించి, ఖాళీ ప్రదేశాల్లో సుమారు 50,000 స్థానిక జాతుల మొక్కలు నాటారు. దాదాపు 25,000 పొద జాతులను గట్లుగా నాటారు. ప్రస్తుతం ఉన్న చెట్ల పెంపకం పునరుజ్జీవన పనులను ప్రత్యేకంగా చేపడతారు. మొక్కలు నాటిన ప్రదేశాలలో సవాలుగా మారిన కలుపును తొలగిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడతారు. నీటి అవసరాల కోసం మూడు జలాశాయాలను అభివృద్ధి చేశారు. ఈ ప్రాంతంలో నిర్మించిన రాతి డ్యామ్‌లు నేల, నీటి సంరక్షణతో పాటు అటవీ పునరుజ్జీవనానికి తోడ్పడతాయి.

మొత్తం పెట్టుబడి రూ.7.38 కోట్లు

1. టీఎస్ఎఫ్ డీసీ సౌకర్యాల అభివృద్ధి, తోటల పెంపకం, అటవీ పునరుజ్జీవన పనుల కోసం రూ.1.78 కోట్లను వెచ్చించింది.
2. హెచ్ఎండీఏ రక్షణ గోడల నిర్మాణానికి రూ.3.50 కోట్లను ఖర్చు చేసింది.
3. అటవీ శాఖ రక్షణ గోడల నిర్మాణానికి రూ.1.20 కోట్లను ఖర్చు చేసింది.
4. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సబిలిటి (సిఎస్ఆర్) కింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మొక్కలు నాటడానికి రూ.89.65 లక్షలు వెచ్చించింది.

ఫలితాలు :

- 11 మంది సభ్యులకు అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన ప్రత్యక్ష ఉపాధి లభించింది.
- సుమారు రూ. 3 లక్షల నెలవారీ ఆదాయం సమకూరుతున్నది.
- ట్రెక్కింగ్ అవకాశం ఉండటంతో పార్కు పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షిస్తున్నది. కార్తీక మాసంలో అనధికారికంగా ఈ పార్కును తెరిచారు. ఆదివారాల్లో దాదాపు 2000 మంది సందర్శకులు ఈ పార్కుకు వస్తున్నారు.
- రాళ్లపై జంతువుల పెయింటింగ్‌తో పాటు ప్రత్యేకంగా బ్యాలెన్సింగ్ రాక్స్, బేబీ ఎలిఫెంట్, డేగ ముఖం, వృద్ధ సన్యాసి మొదలైన అందమైన రాతి నిర్మాణాలు యువత, పిల్లలను ఆకర్షిస్తున్నాయి.
- ఈ మార్గాలను కలుపుతూ ఉద్యానవనం, ట్రెక్ మార్గాల్లో అభివద్ధి చేయబడిన వాకింగ్ ట్రాక్‌లకు చిన్న చిన్న కొండలు, తరంగాల స్వరూపంతో కూడిన భూభాగం మరింత ఆకర్షణను కలిగిస్తున్నది.
- పార్కులో అభివద్ధి చేసిన చిన్న చెరువు, పెద్దమ్మ చెరువు, చెక్ డ్యాం ఈ ప్రాంతాన్ని మరింత సుందరంగా మారుస్తున్నాయి.
- దక్కన్ పీఠభూమికి ప్రత్యేకమైన ఉష్ణమండల డ్రై స్క్రబ్ ఫారెస్ట్‌ను సంరక్షించడంతో పాటు మరింతగా పునరుజ్జీవింపచేసేందుకు అభివద్ధి చేస్తున్నారు.
- మెలికలు తిరుగుతూ, పచ్చదనంతో అలరారుతున్న ఈ ప్రాంతం ప్రస్తుతం ఈ ప్రాంతం ట్రెక్కర్స్‌కు స్వర్గధామంగా రూపాంతరం చెందింది.
- బొటానికల్ గార్డెన్, కెబిఆర్ నేషనల్ పార్క్ తర్వాత ఇది అత్యంత ప్రసిద్ధ చెంది అర్బన్ ఫారెస్ట్ పార్క్‌గా అవతరించింది.

సందర్శకుల కోసం సౌకర్యాల కల్పన

1. తాగునీటి ప్లాంట్	8. 8 ఆకారంలో వాకింగ్ ట్రాక్
2. 4 ట్రెక్కింగ్ మార్గాలు సుమారు 2 కి.మీ	9. ఓపెన్ జిమ్
3. దాదాపు 4 కి.మీ వరకు నడిచే మార్గాలు	10. యాంఫిథియేటర్
4. టాయిలెట్ బ్లాక్	11. జలపాతం
5. గార్డెన్‌లో 2 బిల్డింగ్ లు	12. 3 చోట్ల రచ్చ బండలు
6. వాచ్ టవర్	13. సంకేతాలు
7. టికెట్ కౌంటర్, గేట్‌తో కూడిన ఎంట్రీ ప్లాజా	14. స్థానిక దేవతల గుడులు
	15. కూర్చోవడానికి బెంచీలు






పేదల పక్షాన సీపీఐ(ఎం)

- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం
- భవన నిర్మాణ కార్మికులకు అండ
- అంగన్‌వాడీలకు చేయూత
- శేరిలింగంపల్లి, మియాపూర్
- ప్రాంతాల్లోని కార్మికుల సమస్యలపై ఉద్యమాలు
- సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ఉద్యమాలు
- కార్మిక సమస్యలపై అనునిత్యం పోరాటాలు
- సామాజిక న్యాయమే ప్రధాన ధ్యేయం
- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శోభన్

సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలు చేపడుతుందని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శోభన్ తెలిపారు. కార్మిక సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తామన్నారు. 'మన నియోజకవర్గం' నవతెలంగాణ ప్రత్యేక సంచికలో భాగంగా నవతెలంగాణతో శోభన్ మాట్లాడారు..

నవతెలంగాణ -రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పేదల ప్రజల సమగ్ర అభివృద్ధికి అనునిత్యం పోరాటాలు చేపడుతుందన్నారు. కార్మిక వర్గాల హక్కుల కోసం సీపీఐ(ఎం) అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నివాసం ఉంటున్న భవన నిర్మాణ కార్మికులు హక్కుల కోసం పోరాడుతోందన్నారు. శ్రమ దోపిడీకి గురువుతున్న కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. యాజమాన్యల చేతుల్లో దోపిడికి గురవుతున్న కార్మికులను ఆదుకోవడంలో సీపీఐ(ఎం) ముందుందని తెలిపారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన అనేక పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడంలో ఎర్రజెండా ముందు వరుసలో నిలుస్తోంది. పారిశుధ్య కార్మికుల హక్కుల కోసం, కనీసం వేతనం, ఉద్యోగ భద్రత కోసం ఎర్రజెండా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదిసింది. శేరిలింగంపల్లిలో రియల్ ఎస్టేస్ రంగం దుసుకుపోతున్న తరుణంలో ఈ ప్రాంతంలో నిర్మాణ కార్మికులు ఎక్కువగా పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న కా ర్మికులంతా పొట్టకుటి కోసం వలస వచ్చిన కార్మికులు. వారిని శ్రమ దోపిడికి గురిచేస్తున్న యాజ మాన్యాలను నిలదీసి శ్రామికుల అండగా నిలుస్తోంది ఎర్రజెండాయే. అనేక పరిశ్రమలలో పనిచే స్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నా యాజమాన్యాలతో చర్చలు జరిపి కార్మికుల న్యాయం చేసిన ఘనత కమ్యూనిస్టులుగా సీపీఐ(ఎం)కు దక్కిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తోంది. పేదల డబుల్‌బెడ్రూంల విషయంలో, ఇంటి జాగాల విషయంలో అనేక పోరాటాలు చేపట్టింది. సంక్షేమ ఫలితాలు ప్రతి అర్హునికీ అందాలని ప్రభుత్వాన్ని అనేక మార్లు నిలదీశాం. సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సీపీఐ(ఎం) పోరాటం చేస్తోందని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శోభన్ తెలిపారు.



పరిశ్రమల వెల్లువ

జిల్లాకు పరిశ్రమలు బారులు తీరాయి.

బహుళజాతీ కంపెనీల యాజమాన్యాలు పెద్ద సంఖ్యలో ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లాలోని భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీనికి తోడు ప్రభుత్వం జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఫుండ్ ప్రాసింగ్ యునిట్లు, ప్రజా వైద్య సదుపాయాలు మెరుగు పర్చేందుకు జిల్లాలో రెండు ఇఎస్ఐ ఆస్పత్రులు మంజురు చేయడం ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్ పార్కులతో జిల్లాలో అభివృద్ధికి వడివడిగా అడుగులు పడుతున్నాయి.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ముంపు సమస్య పరిష్కారానికి రూ.3.48 కోట్లు

జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతాల్లో వరద ముంపు సమస్యను పరిష్కరించేందుకుగాను రూ.348 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. గతేడాది కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని పట్టణ ప్రాంతాలు జలమయం కావడంతో స్థానికులు ఇబ్బందులకు గురైన విషయాన్ని దష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో వరద ముంపు సమస్య పునరావతం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.జిల్లాలోని ఎల్బీనగర్ నియోజకవర్గానికి రూ.113.59 కోట్లు, శేరిలింగంపల్లి నియోజక వర్గానికి రూ.57.74 కోట్లు, మహేశ్వరం నియోజకవర్గానికి రూ. 94.41 కోట్లు, ఇబ్రహీం పట్నం నియోజకవర్గానికి రూ.82.42 కోట్లు, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి రూ.50.68 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వర్షపు నీరు వెళ్లేందుకు అవసరమైన కొత్త నిర్మాణాలను, కుచించుకుపోయిన చోట్ల విస్తరణలు, నాలాలను సమతుల్యం చేసేందుకు అవసరమైన పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టారు.



- రూ. కోట్లలో పెట్టుబడులు
- వేలాది మందికి ఉపాధి అవకాశాలు
- భూముల ధరలకు రెక్కలు

ఎమ్ఎస్ఎమ్ఈ లాంటి ప్రముఖ పరిశ్రమల ప్లాంట్లను జిల్లాలో నెలకొల్పారు. ఈ ఏడాది పారిశ్రామిక రంగానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. షాబాద్ మండలంలోని చందన్‌వెల్లి, సీతారాంపూర్‌లో రూ.1200 కోట్లతో కిటిక్స్, రూ.750 కోట్లతో మలబార్, రూ.800 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంతోపాటు ప్రభుత్వం సంబంధిత సంస్థలకు భూములను కూడా కేటాయించే ప్రక్రియను పూర్తి చేసింది. మరోవైపు బాటసింగారంలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్ పార్కును 2 లక్షల గ్రే హౌస్ స్పేస్ లో లాజిస్టిక్ పార్కును అందుబాటులోకి తీసుకువచ్చారు.

రీజినల్ రింగ్ రోడ్డుకు గ్రీన్ సిగ్నల్

2018లో సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పచ్చజెండా ఊపుతూ నిర్ణయించింది. అంతే కాకుండా భూసేకరణ ప్రక్రియను కూడా చేపట్టారు. ఔటర్ రింగ్ రోడ్డుకు 30 కిలోమీటర్ల దూరంలో రంగారెడ్డి జిల్లాతోపాటు మరో మూడు జిల్లాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డును నిర్మించనున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, భూసేకరణకుగాను మొత్తం రూ.12 వేల కోట్ల నిధులు అవసరమని అధికారులు అంచనా వేశారు. అయితే సంబంధిత నిధుల్లో 50 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే 354 కిలోమీటర్ల మేర నాలుగు లేన్లలో ప్రాంతీయ రింగ్ రోడ్డు అందుబాటులోకి రానుంది. భవిష్యత్తులో రీజినల్ రింగ్ రోడ్డును ఆరు లేన్లకు విస్తరించేలా అధికారులు గతంలోనే ప్రణాళికను రూపొందించారు. రీజినల్ రింగ్ రోడ్డుతో జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.

జిల్లాకు రెండు ఈఎస్ఏ ఆస్పత్రులు

జిల్లాకు రెండు ఈఎస్ఏ ఆస్పత్రులు మంజూరు అయ్యాయి. జిల్లాలోని రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో ఈఎస్ఐ ఆస్పత్రులను ఏర్పాటు చేయనున్నారు. అయితే సంబంధిత నియోజకవర్గాల్లోని శంషాబాద్, జల్‌పల్లిలలో అనువైన స్థలాలను గుర్తించారు. అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ ఏడాదిలోగా సంబంధిత రెండు ఈఎస్ఐ ఆస్పత్రులను కార్మికులకు, పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకుగాను ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

మున్సిపాలిటీల్లో వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు...

జిల్లాలో నాలుగు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలను పంపగా ఒక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే జిల్లాలో యాచారం మండలం కొత్తపల్లిలోని 334 ఎకరాల్లో, ఇబ్రహీంపట్నం మండలంలోని ఖానాపూర్ పరిధిలో 404 ఎకరాలు, మంచాల మండలం తాళ్లపల్లిగూడ పరిధిలోని 473 ఎకరాలు, కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామ పరిధిలో 330 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. అయితే తొలి విడతలో ఈ ఏడాది యాచారం మండలం కొత్తపల్లిలోని 334 ఎకరాల్లో ఆహార ఉత్పత్తి జోన్‌ను ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కూరగాయలకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నారు.

6 అండర్‌పాస్ బ్రిడ్జిలు...

అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు వెళ్లే జాతీయ రహదారి మధ్య 46 కిలోమీటర్ల పరిధిలో ఆరు భారీ అండర్‌పాస్ బ్రిడ్జిలను, ఎనిమిది ప్రాంతాల్లో చిన్న అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించి అందుబాటులోకి తీసుకురానున్నారు. మొయినాబాద్ వద్ద 4.35 కిలోమీటర్ల మేర, చేవెళ్ల వద్ద 8.38 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు. అంగడిచిట్టంపల్లి వద్ద 12 లేన్ల టోల్‌ప్లాజాను అందుబాటులోకి తీసుకురానున్నారు. పనులకు సంబంధించి టెండర్లకు సన్నద్ధం అవుతుండగా, త్వరలోనే పనులు షురూ కానున్నాయి.

శుభకార్యాలలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ స్వరూప-లక్ష్మి నారాయణ దంపతుల పెద్ద కుమారుడు కిరణ్ వాళ్ల కొడుకు, బిడ్డకు పట్టు వస్త్రాల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, రైతు కమిటీ అధ్యక్షులు అంజయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ రవి, పార్టీ నాయకులు మద్దూరు సత్యం, మల్లేష్, యువ నాయకుడు స్వామిగౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

బీఎస్పీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

- మండల బీఎస్పీ అధ్యక్షుడు బాతుక కొండల్



నవతెలంగాణ-మాడ్గుల

వచ్చే నెల 10న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నట్టు బీఎస్పీ మండలం అధ్యక్షుడు బాతుక కొండలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కడ్తాల మండల కేంద్రం నుంచికల్వకుర్తి వరకు పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బంజారా అసోసియేషన్‌కు 2 ఎకరాలు కేటాయించాలి

- ధారవత్ శ్రీనివాస్‌నాయక్



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజపూర్‌లో తీజ్ పండుగ వేడుకలు ఆదివారం బంజారా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ మాజీ వార్డు సభ్యులు ధారవత్ సునీత శ్రీనివాస్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1500 కుటుంబాలు ఉన్న బంజారాలకు 600 గజాల స్థలాన్ని కేటాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బంజారాలు పండుగలు నిర్వహించుకోవడానికి కనీసం రెండు ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. బంజారా నాయకులందరూ రెండెకరాల స్థలం కోసం ఎమ్మెల్యేను సంప్రదించాలని కోరారు.

గురుకుల విద్యాపీఠ్‌లో క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

- జోనల్ ఇన్‌చార్జి ఫిజికల్ డైరెక్టర్ దేవదాస్
- రేపటి నుంచి పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-యాచారం

ఆసక్తి కలిగిన క్రీడాకారులు జోనల్ స్థాయి క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఇబ్రహీంపట్నం జోనల్ ఇన్‌చార్జి యాచారం పీడీ దేవదాసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29, 30, వచ్చే నెల 1, 2వ తేదీల్లో ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీట్‌లో ఎస్జీఎఫ్ 67వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు. క్రీడా పోటీల్లో యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన పాఠశాల అమ్మాయిలు, అబ్బాయిలు అండర్-14, అండర్-17 విభాగాల్లో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ఎంపికలు ఉంటాయని వివరించారు. జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. వివరాలకు దేవదాస్ 9866691079, ఎండి. సాబెర్ 9701505657, వెంకటేష్ 9704038738 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

- డప్పు, దరువుల మధ్య పోతరాజుల విన్యాసాలు



నవతెలంగాణ-యాచారం

శ్రావణమాసం నాల్గోవ ఆదివారం మండల పరిధిలోని ఊరూరా బోనాల ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. మండల పరిధిలోని నందివనపర్తి, మేడిపల్లి, యాచారం, చౌదర్‌పల్లి, మల్కీజ్‌గూడ, తదితర గ్రామాల్లో బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. నందివన పర్తిలో పెద్దమ్మ, గంగాదేవికి ముదిరాజులు బోనాలు సమర్పించారు. మేడిప ల్లి, చౌదర్‌పల్లి, యాచారంలో పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. పిల్లా పాపలు సల్లగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని ప్రజలు అమ్మవా ర్లను వేడుకున్నారు. బోనాల ఉత్సవాల్లో డప్పుల వాయిద్యాల నడుమ పోతరా జుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా నందివనపర్తిలో బీఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ కంబాళ్లపల్లి ఉదయశ్రీనిపెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారు ప్రజలకు బోనాల జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బీసీలు ఐక్యమై రాజ్యాధికారం సాధిద్దాం

- భేరీ రామచందర్ యాదవ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాష్ట్రంలోని బీసీలందరూ ఐక్యమై రాజ్యాధికారం సాదిద్దామని శేరిలింగంపల్లి వేదిక తాత్కాలిక కన్వీనర్ వేరే రామచందర్‌యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో బీసీల ఐక్యవేదిక మొదటి సమావేశంలో తాత్కాలికంగా కన్వీనర్‌గా బేరి రామచందర్ యాదవ్‌ను కమిటీ సభ్యులందరూ కలిసి నియమించారు. ఐక్యవేదిక సమావేశంలో బీసీలందరూ కలిసి బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారని ఈ సమావేశంలో బీసీలందరూ కలిసి ఐక్యంగా ఏ పార్టీ అయినా బీసీలకు టికెట్లు ఇస్తే వాళ్లకే బీసీ ఐక్యవేదిక మద్దతు తెలుపుతుందన్నారు. బీసీలకు రాజ్యాధికారం కావాలని బీసీల ఐక్యంగా ముందు నడిస్తే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని సమావేశంలో మాట్లాడిన వక్తలందరూ పేర్కొన్నారు. బీసీ నాయకులు శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారి రమేష్‌యాదవ్, సాయన్న బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, నియోజక వర్గం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు పసునూటి సరోజమ్మ డివిజన్ జనరల్ సెక్రెటరీ వెంకటలక్ష్మి, అందెల కుమార్‌యాదవ్, హైదరాబాద్ యూనివర్సిటీ బీసీ స్టూడెంట్ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, మైనార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.



మండుతున్న ఎండలు ఎండుతున్న పంటలు

- లక్షల్లో పెట్టుబడి
- కండ్ల ముందే ఎండుతున్న పంట
- ఆందోళనలో ఖరీఫ్ రైతన్నలు
- కౌలు రైతుల పరిస్థితి మరీ అధ్వానం
- కౌలు కూడా వచ్చే పరిస్థితి లేదు
- అయితే అతివృష్టి లేదంటే అనావృష్టితో ఇబ్బందులు



నెల రోజులుగా వరుణ దేవుడు ముఖం చాటేయడంతో మండుతున్న ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. గంపెడు ఆశలతో సాగుచేసిన ఖరీఫ్ పంటలు ఎండు ముఖం పట్టడంతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ముందస్తు వర్షాలతో మురిసిపోయి పంటలను సాగు చేసుకున్న రైతన్నలు నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంట పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేసుకున్న రైతన్నకు కంట నిద్ర కరువైంది.

నవతెలంగాణ-మర్పల్లి

ఖరీదైన బాడిగలు, విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు, కలుపు కోసం కూలీల రేట్లు రైతన్నను అప్పుల్లో ముంచుతున్నాయి. చీడపీడలను తట్టుకునే విత్తనాలు, కలుపు నివారణ మందులు మార్కెట్‌లో రైతన్నకు అందుబాటులో లేక నాసిరకమైన విత్తనాలను భూమిలో ఎత్తుకొన్న రోజు నుంచి మొలకెత్తి పంట కోతకొచ్చే వరకు మందుల పిచికారితోనే పంటలను దక్కించుకోవడం, రెండు, మూడుసార్లు కలుపు తీయడంతో ఖరీదైన పంటల సాగును రైతన్న తట్టుకోలేకపోతున్నాడు.

ఇంటిల్లిపాది సంవత్సరమంతా రాత్రి పగలు కష్టపడి పంటలను సాగు చేస్తే కనీసం పంట పెట్టుబడులు కూడా రావడంలేదని కలత చెందుతున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న పంట పెట్టుబడులు రైతన్నకు గుదిబండగా మారుతున్నాయి. భూములున్న రైతుల పరిస్థితే ఇలా ఉంటే కౌలు రైతుల పరిస్థితి మరీ అగమ్య గోచరంగా మారింది. భూమి కౌలుకు, ఖరీదైన పంట పెట్టుబడులకు చేసిన అప్పులు ఒకటికి మూడింతలై వ్యవసాయం రైతన్నను పీకల్లోతు అప్పుల్లోకి నెట్టుతున్నాయి. చీడపీడలను తట్టుకునే విత్తనాలు, కలుపు నివారణ మందులు రైతన్నకు అందుబాటులో లేక వ్యవసాయానికి దూరమవుతున్నాడు. గంపెడు ఆశలతో లక్షల పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పెసర, మినుము, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి, మొక్కజొన్న, కంది, సోయా పంటలు నెల రోజులుగా వర్షాలు లేక మండుతున్న ఎండలకు ఎండు ముఖం పడుతున్నాయి. కండ్ల ముందే పంటలు దెబ్బతినడంతో రైతుల కన్నీరుమున్నీరు అవుతున్నారు.



అప్పులు తీర్చే పరిస్థితి లేదు

ఎకరాకు పదివేల చొప్పున 30 ఎకరాల భూమిని రూ.మూడు లక్షలు కౌలు చెల్లించారు. ఆరు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి, మొక్కజొన్న, కంది, సోయా పంటలను రాత్రి పగలు కష్టపడి సాగు చేశాను. ముందస్తు వర్షాలు కురవడంతో పంటలు ఆశాజనకంగా ఎదగడంతో గుండెల నిండా సంతోషాన్ని నింపుకున్నాం. నెల రోజులుగా వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండు ముఖం పట్టాయి. రెండు మూడు రోజుల్లో వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిస్తే కనీసం కొంతలో కొంత పంట దిగుబడి వచ్చే అవకాశాలున్నాయి. లేదంటే కౌలుకు పంట పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చలేక ఊరు వదిలే పరిస్థితి నెలకొంది.

- జోగురాజు, కౌలు రైతు

పంటలు ఎండిపోయాయి

నాకున్న ఐదు ఎకరాల పొలంలో రూ.లక్ష 20 వేలు పంట పెట్టుబడి పెట్టి పత్తి, మొక్కజొన్న, సోయ పంటలు సాగు చేశాను. నెల రోజులుగా వర్షం కురువకపోవడంతో సాగుచేసిన పంటలు ఎండలకు ఎదుగుదల ఆగిపోయి ఎండు ముఖం పడుతున్నాయి. ఖరీఫ్ పంటలనే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న మేము ఖరీఫ్ పంటలు చేతికి రాకపోతే బతుకుదెరువు భారమై చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఏమి చేయాలో తోచడం లేదు. ప్రభుత్వమే మమ్మల్నీ ఆదుకోవాలి.

- వెల్చల్ రాములు, రైతు

పెట్టుబడికి లక్ష ఖర్చు చేశాను

లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి ఐదు ఎకరాల్లో మొక్కజొన్న, పత్తి, పంటలు సాగు చేశాను. మొక్కజొన్న విత్తనాలు భూమిలో నుండే కత్తెర పురుగు రోగాలతో మొలకెత్తడంతో మందుల పిచికారికే అధిక ఖర్చు అయింది. రెండుసార్లు కలుపు మరింతా భారమైంది. ప్రతీ సంవత్సరం అతివృష్టి, అనావృష్టి, చీడపీడలు, కలుపు నివారణ వంటి ఖర్చులతోపాటు పంటకోత ఖర్చులు తలకు మించిన భారం అవుతుంది.

- చిట్టేల మల్లేశం, రైతు



తెలంగాణలోని సంక్షేమ పథకాలను కాపీ కొట్టిన కాంగ్రెస్

- వాటినే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ప్రకటించింది
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలోని సంక్షేమ పథకాలను కాపీ కొట్టి కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రవేశపెట్టిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించిన ప్రజా గర్జన సభను ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పాత సీసాలో కొత్త సారా మాదిరిగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధికారంలో ఉన్న ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పథకాలను ప్రవేశపెట్టి చూపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దళితబంధు వంటి పథకంతో దేశంలో ఆదర్శంగా నిలిచిన రాష్ట్రంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి చూపించారని గుర్తు చేశారు. అందులో భాగంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 1000 రెసిడెన్షియల్ పాఠశాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇంటింటికీ నల్ల అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్లు ఉండంగా కూడా ఎస్సీ కార్పొరేషన్ సపరేట్‌గా పెడతామని అన్నారు. సీఎం కేసీఆర్‌కు ప్రధానమంత్రి అయ్యే అర్హతలు ఉన్నాయని, ముచ్చటగా మూడోసారి సీఎం కావడం తథ్యమని జోస్యం చెప్పారు. అదేవిధంగా చేవెళ్లలో తను కూడా మూడవసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, అల్లవాడ ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ చారి, పామేన గ్రామ సర్పంచ్ అక్నాపురం మల్లారెడ్డి, నవాబ్‌పేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేష్, కృష్ణ, పయాజ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, చింటూ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేకనే ప్రతి పక్షాల విమర్శలు

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్



నవతెలంగాణ-మంచాల

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేకనే ప్రతి పక్ష పార్టీల నాయకులు విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్ అన్నా రు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పనులపై నాయకులు కమీషన్‌లు తీసుకు న్నారని, సంక్షేమ పథకాలు అమల్లో పైరవీలు జరిగేవని, పైసలు ఇస్తేనే ఫైళ్లు కదిలేవని, వచ్చిన ఇండ్లు, కార్పొరేషన్ లోన్లు అన్ని నాయకులే తీసుకునే వారన్నా రు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 66 ఏండ్లలో జరుగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు 10 ఏండ్లలోనే చేసి చూపించారనీ, ప్రస్తుతం సంక్షేమ పథకాలు అమల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. వృద్ధులకు రూ.2 వేలు, వికలాంగులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తున్నారన్నారు. రైతు బంధు, రైతు బీమా, దళిత బందు, బీసీ బంధు మొదలగు సంక్షేమ పథకాల అమలుతో పాటు రైతులకు కల్లాలు ఏర్పాటు, ధాన్య కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల జీవితాల్లో పెను మార్పులు తీసుకవచ్చారని అన్నారు. 10 ఏండ్ల నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేకనే ప్రతి పక్ష పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు.

యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో 1న హైదరాబాద్‌లో మహాధర్నా



- ఉపాధ్యాయులు విజయవంతం చేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే. జంగయ్య
- శంషాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు
- సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్

నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు తర్వాత అత్యంత నిరాధరణకు గురైతున్నది విద్య మాత్రమేనని తెలంగాణ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల విద్య వ్యతిరేకులుగా మారారని విమర్శించారు. ఆదివారం యూఎస్‌పీసీ సమావేశం శంషాబాద్‌లోని ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. బదిలీలు, పదోన్నతుల విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదన్నారు. రెండు నెలల సమయంలో డీఎస్సీ ప్రకటన చేశారని కేవలం ఐదు వేల పై చిలుకు పోస్టులను మాత్రమే డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 2014 కంటే ముందు 20 వేల పోస్టులు ఉంటే 2023లో కూడా 22వేల పోస్టులు మాత్రమే చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 60 లక్షల విద్యార్థులకు గాను 28 లక్షల మంది విద్యార్థుల జీవితాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2014కు ముందు 300 గురుకులాలు ఉంటే 2023 నాటికి వెయ్యికి పెంచారని అయితే అందులో ఆరు లక్షల మంది మాత్రమే చదువుతున్నారని తెలిపారు. మిగతా 30 లక్షల మంది ప్రయివేట్‌లో చదివితే 28 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారని వివరించారు. స్కావెంజర్స్, ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. కమీషన్లు వచ్చే వాటిపైనే ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని విమర్శించారు.

2004లో ఓపీఎస్ రద్దుచేసి సీపీఎస్ తీసుకువచ్చారని, దీంతో రిటైర్మెంట్ తర్వాత ఉపాధ్యాయుల బతుకు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. సీఎం ఒక్కసారి కూడా విద్య మీద సమీక్ష జరిపిన పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాన్ని మార్చివేసే ప్రణాళికలో భాగంగా జాతీయ నూతన విద్యా విధానం 2020 తీసుకొచ్చిందని విమర్శించారు. పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామ్యవాదం అనే పదాలను, భగత్‌సింగ్, సారే జహాసే అచ్చా అనే అని రాసిన మహమ్మద్ ఇక్బాల్ రచనలను పాఠ్యాంశాలను తొలగించారని విమర్శించారు. ఉపాధ్యాయ ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాలో ప్రధానంగా సీపీఎస్ రద్దు ఓపీఎస్ పునరుద్ధరణ, ఐఆర్ ప్రకటించాలని నూతన విద్యా విధానం రద్దు చేయాలని, ప్రధాన డిమాండ్లతో 16 సంఘాలతో కూడిన యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో 30 డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా చేస్తున్నామని తెలిపారు. సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి.చంద్రారెడ్డి, బహుజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యాదగిరి రామలింగం, టీఎస్ యూ టీఎఫ్ కార్యదర్శి ఇ.గాలయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే.గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, సీనియర్ నాయకులు విజయలక్ష్మి జిల్లా కార్యదర్శి బి.భువ నేశ్వరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమ్మాని యేల్, ఎం.సురేష్, కార్యదర్శి కే.శ్రీనివాసులు హెచ్‌ఎం కమల్ సింగ్, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

గిరిజన యువతులు భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు జరుపుకునే పండుగ తీజ్ అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లోని సాయిదయ కాలనీలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆయన పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గిరిజన తండాలో తీజ్ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుందన్నారు. పెండ్లి కానీ యువతులు తొమ్మిది రోజులపాటు నవధాన్యాల మొలకలకు ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేస్తారని అన్నారు. ఇంజాపూర్‌లో ఇంతపెద్ద ఎత్తున తీజ్ పండుగను నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. బంజారా అసోసియేషన్‌కు 600 గజాల స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, కళ్యాణ్‌నాయక్, బ్యాంక్ డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, నాయకులు గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, కాకుమాను చిన్నయ్య, బొక్క కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు





నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలోని నేదునూరు గ్రామంలో పోచమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బి. శ్రీనివాస్, గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పతంగే పాండు జన్మదినం సందర్భంగా చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్‌లోని రాయదుర్గం గ్రామం గోర్రెంక బస్తీ సమస్యల పరష్కారానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బస్తీవాసులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సతీష్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్, గండయ్య ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వర ముదిరాజ్, దేవేంద్ర ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పరిశీలన



- డీఆర్డీఓ కృష్ణన్

నవతెలంగాణ-కొడంగల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహలక్ష్మి పథకం కింద గుర్తించిన లబ్దిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచే ప్రక్రియను వేగవంతం చేయాలని డీఆర్డీఓ కృష్ణన్ అన్నారు. కొడంగల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో గృహలక్ష్మి పథకం కింద గుర్తించిన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్‌లో పొందుపరుస్తున్న వివరాలను డీఆర్డీఓ కృష్ణన్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను త్వరితగతిన ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పాండు, ఎంపీ ఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి మంత్రి రాక



నవతెలంగాణ-మహేశ్వరం

నేడు మండల పరిధిలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డిలు హాజరుకానున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంగోతు రాజు నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నాగారం నుండి పడమటి తండా వరకు రూ. 112.50 లక్షలతో రోడ్డు వెడల్పు పనులు, డబిల్‌గుడా గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, గొల్లూరులో రూ.60 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం తర్వాత గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం, నాగులదోని తండాలో నిర్మించిన సేవాలాల్ గుడిని ప్రారంభిస్తారని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంబంధించిన అధికారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు.

లక్ష్మీ గూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో యువకుడు దారుణ హత్య



నవతెలంగాణ-రాజేంద్రనగర్

యువకుడిని కొన్ని దారుణంగా హత్య చేసి చెట్ల పొదల్లో పాడేసిన ఘటన ఆదివారం మైలార్దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన రాజ పాశ్వాన్ (17) కొంతకాలం బతుకుదెరువు కోసం లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ ప్రాంతానికి వలస వచ్చాడు. ఇక్కడ స్థానికంగా ఉన్న ఒక కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం చెట్ల పొదల్లో ఒక వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు స్థానికంగా ఉండే రాజ పాశ్వాన్ గుర్తించారు. ఇటీవల అతని స్నేహితులతో గొడవలు జరిగాయని ఈ హత్యకు గొడవలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ పోరాటం



- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

నవతెలంగాణ-షాబాద్

కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఎప్పుడూ సీఐటీయూ పోరాటం చేస్తూనే ఉంటుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండలం నాగర్కుంటలో ఆదివారం నూతనంగా ఏర్పాటుచేసిన సీఐటీయూ జెండాను పంచాయతీ కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... దేశంలో కార్మికుల పక్షంగా సీఐటీయూ ఉంటూ పెట్టుబడిదారులకు, పాలకవర్గాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మిషన్ భగీరథ కార్మికులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, కంపెనీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై అనునిత్యం అనేక పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మామిడిపల్లి నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల ఉపాధ్యక్షులు సత్తయ్య, సీఐటీయూ మండల మహిళాధ్యక్షురాలు కవిత, సీఐటీయూ నాయకులు మల్లయ్య, రామచంద్రయ్య, గ్రామ యువకులు సురేందర్, మహేందర్, రమేష్, సాయిప్రసాద్, ఎల్లేష్, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి టెక్స్‌టైల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి టెక్స్‌టైల్స్‌ను ఆదివారం వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సతీ మణి సబితా ఆనంద్ పౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ కలిసి ప్రారంభించారు. కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యర్థులు ఒకటయ్యారు





- ఇరువర్గాలను కలిపే పనిలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి
- అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా నాయకుల పనితీరు ఉండాలని దిశా నిర్దేశం
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి వర్గీయులకు సమానంగా పదవులు ఉండాలని ఒప్పందం
- ఈనెల 31న తాండూరులో మహేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి సంయుక్తంగా ర్యాలీ

నవతెలంగాణ-తాండూరు

తాండూరు అసెంబ్లీలో రసవత్తర రాజకీయాలు కొనసాగుతున్నాయి. తాండూరు నియోజకవర్గ రాజకీయాల్లో ఎప్పుడు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకునే మంత్రి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలు అధిష్టానం ఆదేశాలతో ఇద్దరు ఒకటయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఉన్న ఇద్దరు నేడు కలిసిపోయారు. తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇద్దరు నాయకులను కలిపేందుకు చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఇరు వర్గాల నాయకులతో మాట్లాడి నచ్చ చెబుతున్నారు. ప్రత్యేక సమావేశాలతో అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఏ పదవులు వచ్చినా ఇరు వర్గాలకు సమానంగా ఉండే విధంగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎమ్మెల్సీ, మంత్రి, మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలతోపాటు వారి సెకండ్ క్యాడర్‌తో కూడా ఎంపీ రంజిత్ రెడ్డి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఒకటి చేస్తున్నారు. ఇరువర్గ నాయకులు కార్యకర్తలూ ఒక్కటయ్యారు. నాయకులను కార్యకర్తలను ఏకతాటికి తీసుకోచ్చి ఎంపీ రంజిత్ రెడ్డి మధ్యవర్తిగా ఉండి ఒకటి చేశారు. రెండు రోజులుగా హైదరాబాద్ శివారులోని ఎంపీ రంజిత్ రెడ్డి ఫామ్ హౌస్ నందు ఎమ్మెల్సీ మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ వర్గీయుల అనుచరులతో ఎంపీ రంజిత్ రెడ్డి మధ్యవర్తిగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో భేటీ అయ్యారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ అధిష్టానం మేరకు ఒక్కటిగా ఉండి చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించినట్లు సమాచారం. పార్టీలో వర్గాల మధ్య సయోధ్య కుదిరే విధంగా పదవుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ప్రత్యర్థులుగా ఉన్న సమయంలో పెట్టుకున్న వివిధ కేసులు, నామినేటెడ్ పదవులు, లబ్దిదారుల ఎంపికపై చర్చించినట్లు తెలుస్తుంది. ప్రతి మండలంలో ఇద్దరి నాయకులకు సంబంధించిన వారికి పదవులు దక్కే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న లబ్దిదారుల ఎంపికల్లో లబ్దిదారులు కూడా సమానంగా ఉండేలా చూసుకోవాలని ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. తాండూరు నియోజక వర్గం రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న ఇద్దరు నాయకులు కలిసి తాండూరు పట్టణంలో భారీ ర్యాలీతో పాటు సభను నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాండూరులో ఇద్దరు నాయకులు కలిసి పోవడంతో సెకండ్ క్యాడర్ నాయకులు కూడా కలిసి పోతారా లేదా వేచి చూడాలి.



కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి



- సీఐటీయూ డిమాండ్
- నేడు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా జయప్రదం చేయండి
- 13వ రోజుకు చేరిన ఏఎన్ఎం సమ్మె

నవతెలంగాణ-తాండూరు

ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని కోరుతూ కొనసాగిస్తున్న సమ్మె ఆదివారంతో 13వ రోజుకు చేరింది. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో కాంట్రాక్టు ఏఎన్ఎంల 13వ రోజు సమ్మె సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం 1520 ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి ఖాళీ పోస్టుల్లో కాంట్రాక్ట్ వారిని సీనియార్టీ ప్రకారంగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించామన్నారు. జులై 31వ తేదీన సమ్మె నోటీసు కూడా ఇచ్చారని ఆగస్టు 15 నుండి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకొని నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వవైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ఇటీవల కాలంలో మెడికల్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ అప్పుడు పరీక్ష లేకుండా రెగ్యులర్ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్టులు ఏఎన్ఎంలు మేల్ హెల్త్ అసిస్టెంట్లను డైరెక్ట్‌గా రెగ్యులర్ చేశారు. కానీ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలో విషయం వరకు వచ్చేసరికి పరీక్ష విధానంపెట్టడం అన్యాయమన్నారు. పరీక్ష విధానం రద్దుచేసి యథావిధిగా రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు ఏఎన్ఎంల తాండూర్ డివిజన్ అధ్యక్షులు వెంకటమ్మ, ఉపాధ్యక్షులు శ్రీదేవి, వెంకటమ్మ, కోశాధికారి భారతి, ప్రధాన కార్యదర్శి మల్లమ్మ, సహాయ కార్యదర్శిలు పుష్ప, మాధవి, రోజా, వనిత, నిర్మల, వైదేవి పాల్గొన్నారు.

ఉపాధి కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యం



- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.శివశంకర్
- రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

ఉపాధి కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యమని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ళ శివశంకర్ అన్నారు. హన్మకొండ పట్టణంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 3 రోజులుగా కొనసాగుతున్న రాజకీయ శిక్షణ తరగతుల్లో పూర్వపు సమితి పరిధిలోని ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల, మండలాలకు చెందిన డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నట్టు జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ళ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాల కార్యాచరణను రూపొందించినట్టు చెప్పారు. రాజకీయ లబ్ధికోసం కుల, మత, జాతి పేరుతో తప్పుదోవ పట్టిస్తున్న యువతను మేల్కొలిపి కేంద్ర, రాష్ట్ర పరిధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండు చేస్తూ ఆందోళనలు చేపట్టేందుకు రాష్ట్ర కమిటీ ప్రణాళికలు రూపొందించినట్టు శివశంకర్ తెలిపారు. శిక్షణా తరగతుల్లో ఆమనగల్ డీవైఎఫ్ఐ నాయకులు క్రిష్ణ, వినోద్, అరుణ్, పవన్, భాస్కర్, గణేష్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



'ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ-కొడంగల్

అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటర్ నమోదుగా చేసుకోవాలని మండల తహసీల్దార్ బి.విజయ్ కుమార్ అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిట్లపల్లి, అన్నారం, నాగారం, రుద్రారం, అంగడి రైచూర్ గ్రామపంచాయతీల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కుమార్‌తో కలిసి మండల తహసీల్దార్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఓటరు నమోదుకు మార్పులు, చేర్పులు చేసుకునేందుకు దరఖాస్తులు ఎన్ని వచ్చాయో బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. 26,27వ తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటూ ప్రజలకు కావాల్సిన సమాచారం, మార్పులు, చేర్పులు, చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ నమోదుపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2,3 తేదీల్లో మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని 18 ఏండ్లు నిండిన యువతీయువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'జంతువులను రక్షించడం అందరి బాధ్యత'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

జంతువులను రక్షించడం అందరి బాధ్యత అని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, యాక్టర్ అయిన అభిగ్న వూతులూరు అన్నారు. జంతు హక్కులు, జంతువుల పట్ల నైతిక పరిగణనలను ప్రోత్సహించడం కోసం 'హైదరాబాద్ సేవ్ యానిమల్' సంస్థ ఆధ్వర్యంలో జంతువుల బాధల పట్ల ప్రజల దృష్టిని ఆకర్షించడం లక్ష్యంగా వరల్డ్ డే ఫర్ ది ఆఫ్ స్పేసిస మ్ (ప్రపంచ అంతరిస్తున్న జాతుల దినోత్సవం) సందరంగా గచ్చిబౌలి పీవీఆర్ ప్రిస్టన్ వేదికగా ఎన్ఎండీసీ మారథాన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా జంతు సంరక్షణపై అవగాహన కల్పిస్తూ జీవ జాతుల పైన ప్రభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, యాక్టర్ అయిన అభిగ్న వూతులూరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంతు సంరక్షణపై అవగాహన పెరగాల్సిన అంశాలపైన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కుక్కలు, పిల్లుల వంటి పెంపుడు జంతువుల పట్ల సమాజం అనుబంధం పెరుగుతూనే ఉంటుందని ఈ స్వభావం సంఘటనలు వాటి తేడాలతో సంబంధం లేకుండా అన్ని జాతుల పట్ల ఒకే రకమైన కరుణను విస్తరించడానికి ఒక ఇదొక గుర్తుగా ఉంటుందని నిర్వాహకులు ఆదిత్య ఎస్‌కే తెలిపారు. యానిమల్ సేవ్ హైదరాబాద్ అంకితమైన వాలంటీర్లు మానవులు అనుభవించినట్లుగానే జంతువులు ఆనందాన్ని, బాధలను అనుభవిస్తాయనే కాదనలేని సత్యాన్ని వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి దృఢమైన ప్రయత్నాలు వివిధ పరిశ్రమలతో అవలంబించబడిన అశాంతికరమైన పద్ధతులను బహిర్గతం చేస్తాయని ఇవి జంతువుల ఆబ్జెక్టిఫికేషన్‌ను శాశ్వతం చేస్తాయని తస్వీర్ ఖానమ్ తెలిపారు.

నీలం మధు ముదిరాజ్‌కు మద్దతు తెలిపిన రాయదుర్గం వాసులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం చిట్కుల్‌కు చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గానికి చెందిన ముదిరాజ్ కులస్తులు ఆదివారం తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాయదుర్గం గొర్రెక బస్తీ సభ్యులు సతీష్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్, రాములు ముదిరాజ్, గండయ్య ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వర ముదిరాజ్, దేవేంద్ర ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

'సీఎంఆర్ఎఫ్‌తో ప్రజల ఆరోగ్యానికి భరోసా'



నవతెలంగాణ-ఆమనగల్

సీఎం సహాయనిధి పథకంతో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కలుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండలంలోని రావిచేడ్‌కు చెందిన పెంటాజీ కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పెంటాజీకి వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్ విన్నపం మేరకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సీఎం సహాయ నిధి నుంచి వెంటనే రూ.5 లక్షలు ఎల్‌ఓసీ రూపంలో మంజూరు చేయించి ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంపీటీసీ గోపాల్‌తో కలిసి బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సైక్లోథాన్ ర్యాలీ



- పాల్గొన్న డీఎస్పీ శేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో ఆదివారం మార్వాడీ యువమంచ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా సైక్లోథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైక్లోథాన్ 3.0 ర్యాలీ ఆదివారం ఉదయం 7 గంటలకు కొనసాగింది. ఆదివారం ఆల్ ఇండియా మార్వాడీ యువమంచ్ పిలుపు మేరకు సైక్లోథాన్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని తాండూరు డీఎస్పీ జీ.శేఖర్ గౌడ్ హాజరై సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఉదయం 7 గంటల నుంచి గంగోత్రి స్కూల్ నుంచి విలియంమూన్ చౌరస్తా, ఇందిరా చౌరస్తా, శాంత్ మహల్ చౌరస్తా, డీఎస్పీ కార్యాలయం, మార్వ బజార్ నుంచి గగ్రాని ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ర్యాలీలో దాదాపు 200 మంది విద్యార్థులు, సైకిలిస్ట్ సభ్యులు, మంచ్ సభ్యులు యాత్రలో పాల్గొన్నారు. పురవీధుల గుండా ర్యాలీలో సైకిలింగ్‌పై ప్రజలను చైతన్య పరిచేలాల నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం గగ్రానీ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ శేఖర్ గౌడ్, చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ ర్యాలీలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. ప్రతిరోజు 10 కిలో మీటర్లు సైకిలింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మార్వాడీ యువ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్డా, తాండూరు అధ్యక్షులు బ్రిజ్ మోహన్ బూబ్, కార్యదర్శి కిషన్ రాఠి, కోశాధికారి అరుణ్ సార్డా, ప్రోగ్రామ్ చైర్మన్ భరత్ దేవ్‌డా, మాజీ అధ్యక్షులు రమేష్ చంద్రబూబ్, సూపర్వ ప్రకాష్ సోమాని, కుంజ్ బిహారీ సోనీ, సన్ని అగ్రవాల్, పవన్ సోని, దినేష్ పర్తానీ, అనిల్ సార్డా, లక్ష్మీనారాయణ బూబ్, ఆశిష్ సార్డా, గంగోత్రి స్కూల్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





మృతుని కుటుంబానికి వివేకానంద యూత్ చేయూత

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండలంలోని మక్తమాధారం గ్రామానికి చెందిన ఆమంచ లింగం ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారికి తమ వంతు తక్షణ సహాయంగా రూ.5 వేలు యూత్ తరపున అందజేశారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని యడవల్లి గ్రామంలో గుద్దేటి జంగమ్మ నిరుపేద వృద్ధురాలు మృతి చెందింది. ఆదివారం ఈ విషయం కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తమ కార్యకర్తల ద్వారా తెలుసుకుని తన కార్యకర్తల ద్వారా రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మల్లయ్య, రాజు, రమేష్, మల్లయ్య, రామకృష్ణ , తాహేర్, రాములు, శ్రీకాంత్ , విజయ్ కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- మన్నెగూడ ఎంపీటీసీ మస్రత్ అదిల్

నవతెలంగాణ-పూడూర్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మన్నెగూడ ఎంపీటీసీ మస్రత్ అదిల్ అన్నారు. ఆదివారం పూడూరు మండల పరిధిలోని మన్నెగూడలో ఓటు హక్కుపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులందరూ 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమైందని అన్నారు. ఓటర్ లిస్టు జాబితాలో తప్పులను సరిచేసుకునే అవకాశం కూడా ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హుస్సేన్, ఇబ్రహీం పంచాయతీ కార్యదర్శి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు



చంద్రయ్య నివాసంలో గీతా పారాయణం

నవతెలంగాణ-కేశంపేట

కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన ధన్వంతరి గ్రామీణ వైద్యులు బోధ చంద్రయ్య నివాసంలో ఆదివారం శ్రావణమాసం శుద్ధ ఏకాదశి సందర్భంగా గీతా పారాయణం కార్యక్రమం నిర్వహించారు. కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి గీతా భక్తులు గీతాపారాయణం, లక్ష్మీ అష్టోత్తరము, విష్ణు సహస్రనామాలు, హనుమాన్ చాలీసా పారాయణాలు చేశారు. పూజారి కుమారస్వామి పూజారి కుమారస్వామి వేద మంత్రోచ్చారణలతో బోధ పుష్పమ్మ చంద్రయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగ్ర లక్ష్మమ్మ, శ్రీగురు బోధ రంగయ్యస్వామి, మల్లారెడ్డి, జంగారెడ్డి, అలివేలమ్మ వెంకట్రెడ్డి, ప్రేమమ్మ జగదీష్ గౌడ్, నాగిరెడ్డి, పల్లాటి కృష్ణయ్య, కోటిరెడ్డి, బచ్చిరెడ్డి, అనసూయమ్మ నర్సింలు, వడ్ల కృష్ణయ్య మహాలింగమ్మ, లక్ష్మమ్మ నరసింహారెడ్డి, నారాయణ, కాకునూరు, నిర్దవెల్లి గ్రామాల భక్త బందం, గీత భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

బీఆర్ఎస్ నాయకుడు నల్లవెల్లి కార్తీక్ కుమార్

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 10వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు నల్లవెల్లి కార్తీక్ కుమార్ అధ్యక్షతన వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఆదివారం వార్డు ముఖ్య కార్యకర్తల 3వ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పరిశీలకుడిగా దండుమైలారం మాజీ సర్పంచ్ చీమల జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివార్డులో పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కృషి వల్లేనే తుర్కయంజాల్ మున్సిపాలిటీతో పాటు 10వ వార్డులో ప్రతి కాలనీలో అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు పరిధిలో ఉన్న ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని వార్డు అధ్యక్షులు కార్తీక్ తెలిపారు. కార్యక్రమంలో పరిశీలికులు పిఎసిఎస్ డైరెక్టర్ దేవదాసు రవి, వార్డు మెంబర్ కాకి లింగం, గల్లయ్య, తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, బీఆర్ఎస్ నాయకులు కొమ్మిని దయానంద్, చెక్క బాల్ నర్సింహా, చెక్క మల్లయ్య, మెత్తరి అశోక్, చెక్క సుధాకర్, చెవుల నరేందర్, తావుల జగన్, చెక్క నర్సింహా, గుడ్ల రాజు, చెక్క రఘు, రవీందర్, రాము, 10వ వార్డు జనరల్ సెక్రటరీ ధర్మ కన్నా, యూత్ అధ్యక్షులు బబ్లు, యువజన సంగం అధ్యక్షులు శ్రవణ్, చెవుల వినోద్, శివగణేష్, నాని, శివకుమార్, వేణు, లడ్డు, బలరాం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-ఆమనగల్

శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆమనగల్ పట్టణంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పట్టు వస్త్రాలు ధరించిన మహిళలు సాంప్రదాయ నృత్యాలతో నెత్తిమీద బోనాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అంతకుముందు సంఘం సభ్యులతో కలిసి నల్లగొండ విజిలెన్స్ సీఐ గజ్జె చరమందరాజు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ఎస్ఐ బాల్ రామ్, 11వ వార్డు కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు ముక్కరి కృష్ణయ్య తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పోచమ్మ తల్లి దేవస్థానం కమిటీ అధ్యక్షులు జనిగల గిరి యాదవ్, ఉపాధ్యక్షులు ముక్కరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బైకని అశోక్, పెద్ద శ్రీను, కోశాధికారి వెంకట్ యాదవ్, ప్రవీణ్, బైకని నరసింహ, పర్వతాలు, ముక్కరి పర్వతాలు, సముద్రాల వెంకటేష్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లేడ్ చౌదరిగుడ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో జిల్లేడ్ గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు హామీలు ఇచ్చాడు కానీ హామీలు అమలు పరచడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ తీసుకు వస్తున్న డిక్లరేషన్లతో రాష్ట్ర ప్రభుత్వానికి భయాందోళన పట్టుకుందని తెలిపారు. నాడు గ్రామాల సంక్షేమం కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీని నేడు గ్రామాల్లో ప్రజలు గుర్తు చేస్తున్నారంటే కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు అందించిన లాభాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. నాడు వైఎస్ఆర్ హయాంలో ఇండ్లు, భూములు, రేషన్ కార్డులు వంటివి ఎలాంటి ఆంక్షలు లేకుండా అందిస్తే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో ఆంక్షలతో పార్టీలోకి లాక్కొని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలికంగా సంక్షేమ పథకాలు సృష్టించి వారికి అందజేస్తూ మభ్యపెడుతున్నారని అన్నారు. గ్రామాల్లోని ఇతర పార్టీల నాయకులను సంక్షేమాల పేరిట వలవేసి మభ్యపెడుతూ భయాందోళనకు గురి చేస్తూ పార్టీలోకి లాక్కుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా నిత్యవసర సరుకుల ధరలు గ్యాస్, డీజిల్, పెట్రోల్ వంటి ధరలను పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రూ.500లకే సిలిండర్ అందజేస్తూ ప్రజల కష్టాలు పరిష్కరించేందుకు ముందుకు వస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వివరించారు. బడుగుబలహీన వర్గాల ప్రజలందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరిధర్, బికం శశిధర్, ఎల్లేశ్వర్, సత్తయ్య, ఎల్‌రెడ్డి, బాలయ్య, ఆంజనేయులు, జితేందర్ రెడ్డి, సలీం, నర్సింలు, శేఖర్, వెంకట నరసింహారెడ్డి, దామోదర్, ఖలీల్, వెంకట్ రాములు, శ్రీనివాస్, కాస్లాబాద్ పాపయ్య, మల్లేష్, పిట్టె వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్, అన్వర్, భాస్కర్, జక్కని రవి, సురేందర్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే నా లక్ష్యం

- అణిచివేత ధోరణి మానుకోవాలి
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి
- బీజేపీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





నవతెలంగాణ-కేశంపేట

ప్రజా సేవే నాలక్ష్యం ప్రజలే నాదైవం వారికి సేవ చేయడంలోనే నాకు ఎంతో సంతోషం ఉందని షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం కేశంపేట మండలం లేమామిడి, బోదునంపల్లి, లింగంధన, పాపిరెడ్డి గూడ, తొమ్మిదిరేకుల, కాకునూరు, సుందరాపురం గ్రామాలలో పివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు విష్ణు అన్న కానుక చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రస్టు ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఓర్వలేక నాపై బీఆర్ఎస్ నేతలు అక్రమ కేసులు పెట్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల అరాచకాలు ఎక్కువైపోయాయని, ప్రజలు కూడా గమనిస్తున్నారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజలకు నేను చేయాలనుకున్న సేవను కొనసాగిస్తూనే ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో లక్ష 5వేల చీరలను లక్ష్యంగా పెట్టుకొని పంపిణీ చేస్తున్నట్లు, 9100 మంది యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందజేసినట్టు వివరించారు. నియోజవర్గంలో మార్పు రావాలనే సంకల్పంతో సెప్టెంబర్ 7నుంచి నియోజకవర్గంలో చౌదరిగుడా మండలం నుంచి కేశంపేట మండలం వరకు పదివేల మందితో పది రోజులపాటు పాదయాత్ర చేస్తామని తెలిపారు. ఈ పాదయాత్రలో యువత,మహిళలు పెద్ద ఎత్తున భాగస్వాములై ముందుకు సాగుతామని వివరించారు. ప్రజలు రాబోవు ఎన్నికలలో ఓటు ద్వారా బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పసుల నరసింహులు యాదవ్, నాయకులు సిల్వేరు లింగయ్య, భవనం కృష్ణారెడ్డి, పాండురంగారెడ్డి, వెంకటేష్, గోపాల్ రెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం గడ్డ రంగన్న అడ్డ

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్, మంగలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కీలు కత్తి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో ఎట్టి పరిస్థితుల్లో మల్‌రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరారు. కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రహరీ గోడకు శంకు స్థాపన

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ప్రహరి గోడ నిర్మాణానికి బీజేపీ జిల్లా కార్యదర్శి, 13 వ వార్డు కౌన్సిలర్ పొట్టి రాములు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో విద్య వ్యవస్థను పట్టించుకోవడం లేదని వాపోయారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు తెరిచి నెలలు కావొస్తున్న సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు కోకన్వీనర్ వై.నారాయణ , బీజేపీ సీనియర్ నాయకులు దొంకని ఈశ్వరయ్య, బి.దేవదాసు , ఆదిభట్ల మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ గజ్జెల నరసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పి.శ్రీనివాస్, ఆదిభట్ల మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ టి.సదానంద్, శానిటేషన్ సూపర్‌వైజర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఉప్పల ట్రస్ట్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని రాంపూర్, లింగరావుపల్లి గ్రామంలో ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన కాకి జంగయ్య, కాకి యాదయ్య, కాకి యాదమ్మ, కాకిపారేశా, నిర్దవెల్లి అంజయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంట్ ఇసుక ఇప్పించారు. ఈ సందర్భంగా వారు జడ్పీటీసీ వెంకటేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

సంగాయపల్లి గ్రామానికి చెందిన అంతారం కమలమ్మ వారం రోజుల క్రితం మృతిచెందింది. ఉప్పల ట్రస్ట్ ద్వారా రూ,3వేల రూపాయలు ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి ద్వారా వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి ,రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసు శ్రీనివాస్ రెడ్డి ,మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్, గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య ,ఉప సర్పంచ్ మణికంఠ యాదయ్య, బ్లడ్ క్యాంప్ చైర్మన్ అంజిరెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, ఎం శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, జానయ్య, నాగేష్ , యువ నాయకుడు బోదాస్ నరసింహ, కాకి కుమారు తదితరులు పాల్గొన్నారు.



'కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి'

నవతెలంగాణ-షాబాద్

కురుమలు అన్ని రంగాల్లో రాణించాలని కురుమ సంఘం మండలాధ్యక్షుడు మద్దూరి పాండు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని స్టార్ గార్డెన్‌లో కుమ్మరిగూడ గ్రామానికి చెందిన కాట్న సత్తయ్య లక్కిడికాపూల్ ఏసీపీగా పదోన్నతి పొందిన సందర్భంగా షాబాద్ మండల కురుమ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమలు తమ పిల్లలను మంచిగా చదివించాలన్నారు. అప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్ల సత్తయ్య, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, మండల ఉపాధ్యక్షుడు నారాయణ, సంఘం నాయకులు బర్క కృష్ణ, నరేందర్, చిన్నయ్య, యాదయ్య, సత్యనారాయణ, రాజు, గోపాల్, నర్సింహులు, మల్లేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని వాసుదేవ్‌పూర్ గ్రామ సర్పంచ్ పాత్లావత్ చాంధి అనారోగ్యంతో శనివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబంతో పాటు సర్పంచ్ చాంధి కుమారులైన మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, ప్రముఖ జర్నలిస్టు లక్ష్మణ్ నాయక్ తదితరులను పరామర్శించి ఓదార్చారు. అంతకు ముందు చాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్, గిరిజన సంఘం నాయకులు దుద్య నాయక్, జైపాల్ నాయక్, తారసింగ్, సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా పద్మసత్యం

నవతెలంగాణ-తలకొడపల్లి



మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో ఆదివారం గ్రామ ముదిరాజ్ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముదిరాజ్ మహాసభ తలకొండపల్లి మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్‌తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా దేవుని పడకల్ గ్రామానికి చెందిన పద్మసత్యంను నియమించి నియామక పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ముదిరాజ్ సంఘం నాయకులు రామస్వామి, జంగయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, సత్యం, వెంకటేష్, కృష్ణ, రవి, రమేష్, స్వామి, నరసింహ, శ్రీరాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈదమ్మ బోనాలు

- అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు

డప్పుల దరువులతో నెత్తిమీద బోనాలతో మహిళల ఊరేగింపు

నవతెలంగాణ-ఆమనగల్



వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆమనగల్ పట్టణంలో ఈదమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం మండల అధ్యక్షులు గండికోట మల్లేష్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు, పుష్పాలు, పచ్చటి తోరణాలతో ఈదమ్మ ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. సాయంత్రం మహిళలు, ఆడపడుచులు నూతన పట్టు వస్త్రాలు ధరించి డప్పుల దరువులతో నెత్తిమీద బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు సంఘం నాయకులు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు దేరంగుల వెంకటేష్, సంఘం నాయకులు సంపంగి శ్రీనివాసులు, వరికుప్పల గణేష్, తిరుపతయ్య, రాజశేఖర్, ఈదమయ్య, శ్రీను, వీరయ్య నరసింహ, నిరంజన్, సత్యనారాయణ, రామచంద్రయ్య, రాజశేఖర్, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ముద్దెంగూడ గ్రామస్తులు



నవతెలంగాణ-షాబాద్

గనులు, సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని ఆదివారం ముద్దెంగూడ గ్రామస్తులు నగరంలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహులు, రిటైర్డ్ టీచర్ లింగం, గ్రామస్తులు రాజు, పాపిరెడ్డి, సురేష్, సత్యనారాయణ, సుధాకర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుకు స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడ కేంద్ర ప్రాథమిక పాటశాలలో ఓటర్ నమోదు కు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్థానిక బీఎల్‌ఓలు ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్య క్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎంఆర్‌ఓ అన్వర్ సందర్శించి పరిశీలించారు. తదనంతరం ఎంఆర్‌ఓ మాట్లాడుతూ స్థానిక బూత్ లెవల్ అధికారి బీఎల్‌ఓలు ప్రత్యేక క్యాంపెయిన్ తేదీల్లో ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2,3 2023 లలో అన్నీ పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంటారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పొట్టి రాములు, ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ జెనెరల్ సెక్రెటరీ గజ్జెల నరసింహారెడ్డి, ఆర్ఐకృష్ణ, ఆర్ఐ పుష్పలత, బీఎల్‌ఓలు జి.రాజశేఖర్, టి. సదానంద్, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



కలిసికట్టుగా బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్

నవతెలంగాణ-తాండూరు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి ఫాంహౌస్‌లో తాండూరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలను తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ మర్యాదపూర్వకంగా భారీ గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని అందరూ కలిసికట్టుగా గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆశన్న బీఆర్ఎస్ యాలాల అధ్యక్షులు రవీందర్ రెడ్డి కౌన్సిలర్ ముక్తార్నాజ్ పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యురాలిని కలిసిన ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-శంకరపల్లి

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలుగా ఎంపికైనా ఎంపీ రంజిత్ రెడ్డి సతీమణి గడ్డం సీత రంజిత్ రెడ్డినీ ఆదివారం శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ బి సోల్ల శ్రీధర్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజ మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్, ఫతేపురం శివకుమార్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

నవతెలంగాణ-రాజేంద్రనగర్



తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేసిన సందర్భంగా ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని, ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ అన్నారు. ఆదివారం కాటేదాన్‌లో జరిగిన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశంలో చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజనం, మున్సిపాలిటీ. జిహెచ్ఎంసీ, నిర్మాణ కార్మిక సంఘం, ఇంకా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గతంలో చేసిన ధర్నాకు ప్రభుత్వం స్పందించి అనేక హామీలు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కానీ ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన ప్రతి హామీని పూర్తిచేసి కార్మికులకు అండగా నిలవాలని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్, డి జగదీష్ జై రుద్ర కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు, బుగ్గ రాములు, వీరన్న ,ఎల్లన్న, శ్రీను, పార్వతి, కృష్ణ, మల్లేష్, ప్రవీణ్, బాలరాజు, మల్లేష్, చైతన్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనం చేస్తున్న తరుణంలో కార్మికులకు అన్యాయం జరగొద్దు

ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్న తరుణంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం, ఆంధ్రప్రదేశ్ అనుభవాలు, విలీన కమిటీ అధ్యయన రిపోర్టు, ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రతిపాదన అంశాల మీద ప్రచురించిన బుక్ లెట్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో నేటి పరిస్థితి, విలీనానికి ముందు పరిష్కరించాల్సిన పేస్కేల్ తదితర అంశాలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, బ్రెడ్ విన్నర్స్ స్కీం, కార్మిక సంఘాలను అనుమతించటం వాటి విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. సీసీఎస్, పీఎఫ్, ఎస్‌బిటి, ఎస్ఆర్‌బీఎస్‌లకు బకాయిల చెల్లింపుల గురించి ప్రభుత్వం స్పష్టత లేదని అన్నారు. అనేక సమస్యలపై స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ విలీన కమిటీ, అధికారుల కమిటి కన్వీనర్‌కి పలు వినతి పత్రాలు సమర్పించామన్నారు. ఆ వినతి పత్రాల్లోనే అంశాలు అన్నింటిని, ఫొటోలతో జోడించి బుక్లెట్ తయారు చేశామన్నారు. కార్మికులకు రూ.5 చొప్పున బుక్‌లెట్ విక్రయించి చైతన్యం చేస్తామన్నారు. అందులో భాగంగా నేడు బస్ డిపో ముందు బుక్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిపో అధ్యక్ష, కార్యదర్శులు యాదయ్య జంగయ్య, కోశాధికారి దిలీప్ ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్
- మైసిగండి తుల్జాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆలయం ఆవరణలో మ్యాక్స్ లైట్స్ ఏర్పాటు పనులు ప్రారంభం





నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని ఆయా గ్రామాల్లో, గిరిజన తాండాల్లో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. మండలంలోని మైసిగండి గ్రామంలో ఉన్న తుల్జాభవాని ఆలయాన్ని ఆదివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్‌తో కలిసి జడ్పీటీసీ దశరథ్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ సహకారంతో రూ.1.50 లక్షలతో చేపడుతున్న ఐమాక్స్ లైట్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఆనందమయమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు జడ్పీటీసీ దశరథ్ నాయక్‌తో పాటు సర్పంచ్ తదితరులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సక్రి, ఉపసర్పంచ్ రాజారాం, నాయకులు దుద్యా నాయక్, చత్రు నాయక్, జవాహర్ లాల్ నాయక్, హీరాసింగ్ నాయక్, వినోద్ నాయక్, రవి నాయక్, కిషన్ నాయక్, కష్టా నాయక్, బీక్యా నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

మండలంలోని నార్లకుంట తాండా గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ రాములు భార్య మంగ్లీ అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం తెల్లవారుజామున మృతిచెందింది. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ మంగ్లీ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజా దేవా నాయక్, మాజీ సర్పంచ్ చత్రు నాయక్, వార్డు సభ్యులు రాంచందర్ నాయక్, నాయకులు రాములు, యాదయ్య, బిచ్చా నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కన్నులపండువగా కంఠమహేశ్వరుని బోనాల వేడుకలు



- సాంప్రదాయ నృత్యాలతో నెత్తిమీద బోనాలతో శోభాయమానంగా ఊరేగింపు
- కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన గోలి

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు నూతన పట్టు వస్త్రాలు, సాంప్రదాయ వస్త్రధారణతో బోనాలతో శోభాయమానంగా ఊరేగింపులో నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించుకున్నారు. ఊరేగింపులో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, కడ్తాల్ గౌడ సంఘం అధ్యక్షులు మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పుల దరువులతో నెత్తిమీద బోనాలతో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్





రెడ్డి గౌడ సంఘం నాయకులతో కలిసి కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నల్లగొండ విజిలెన్స్ సీఐ గజ్జె చరమందరాజు గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ల సుభాష్, కల్వకుర్తి తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్క అల్లాజీ గౌడ్, ఉపాధ్యక్షులు గంగ రవీందర్ గౌడ్, మండల అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గజ్జె వెంకటయ్య, గౌడ సంఘం నాయకులు దూసకంటి యాదయ్య, సైదులు గౌడ్, పల్లె నారాయణ, గుండ్రాతి కుమార్ గౌడ్, సతీష్ గౌడ్ బాలకృష్ణ రాఘవేందర్ బీఆర్ఎస్ నాయకులు వడ్డెమోని శివకుమార్ చలిచీమల సతీష్ సుమన్ నాయక్ బన్నె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి

నవతెలంగాణ-చేవెళ్ల

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పర్యావరణ అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు, రామకృష్ణారావు అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో గాంధీ ఆస్పత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి యువత చాలా మంది ముందుకు వచ్చి స్వతంత్రంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 88 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రక్తం అందుబాటులో లేక శస్త్ర చికిత్సల సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని దీని కారణంగా ప్రాణనష్టం సంభవిస్తోందని అన్నారు. వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తాన్ని మాత్రం కృత్రిమంగా తయారు చేయలేకపోయారని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడినవారు అవుతారని అన్నారు. 18 ఏండ్లు నిండిన ఆరోగ్యవంతులెవరైనా రక్తదానం చేసేందుకు అర్హులని తెలిపారు. ఒకసారి రక్తదానం ఇచ్చిన తర్వాత తిరిగి మూన్నెళ్ల వరకు ఇవ్వొద్దని తెలిపారు. రక్తదానం చేయటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని పేర్కొన్నారు. రక్తదానం అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన మరింత పెరగాల్సిన అవసరముందన్నారు. ఆ బాధ్యత విద్యార్థులు, యువత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఏడాదిలో కనీసం రెండుసార్లు రక్తదానం చేయాలని అన్నారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి తరచూ రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువతను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ సత్య రత్న, డాక్టర్ గాయత్రి, కౌన్సిలర్ సునీత, టెక్నీషియన్ లు, ఆయా గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన మైనార్టీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చౌదాపూర్

మండల కేంద్రం శాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన మైనార్టీ యువజన సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనార్టీ యువజన సంఘం అధ్యక్షులుగా ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా హాజీ, జనరల్ సెక్రెటరీగా ఖలీల్, సెక్రెటరీ ఇమ్రాన్, అడ్వైజర్స్ పాషాఖాన్, అర్షద్, మాక్బూల్, రషీద్, అజ్మేరీ, అజీమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ...తమపై నమ్మకంతో వారిని ఎన్నుకున్నందుకు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సదర్యబ్ సలీం, మహమూద్, జాఫర్, ఇస్మాయిల్, జహంగీర్, సల్మాన్, ఏజాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం గులాబీకి నిలయం





- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఇతర పార్టీల నుంచి పలువురు బీఆర్ఎస్ చేరిక

నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం గులాబీకి నిలయంగా మారుతోందనీ తిరుగులేని శక్తిగా ఎదుగుతామని, ప్రజలందరూ తమకు మద్దతు తెలియ జేస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండలం సాయిరెడ్డి గూడెం, ముచ్చర్ల, దెబ్బడగూడ, బేగంపెట గ్రామాలకు చెందిన సుమారు 400 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుడ్ బై చెప్పి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. మీర్‌పేట్‌లోని క్యాంపు కార్యాలయం వద్ద సంబురాలు నిర్వహించారు. మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేరు ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాబోయే సాధారణ ఎన్నికలలో మహేశ్వరం గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి , మండలాధ్యక్షులు మన్నే జయేందర్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్, ఆయా గ్రామాల సర్పంచులు గోవర్ధన్, రామచంద్ర రెడ్డి, మహేష్ , ఎంపీటీసీ ఇందిరా దేవేందర్ ఆనె గౌనీ అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాల మాజీ ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ఆయా పార్టీలకు మూకుమ్మడిగా రాజీనామలు చేసి బీఆర్ఎస్‌లో చేరారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు విశేష ఆదరణ లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, పార్టీలో చేరిన వారికి సముచితమైన స్థానం ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ





- **ఎమ్మెల్యేను కలిసిన పలువురు నాయకులు**

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పైలెట్ ఖరారు కావడంతో ఆదివారం తాండూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే పైలెట్ గెలవడం ఖాయమని నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి నాయకులు శాలువా పూలమాలతో సన్మానించారు. తాండూరులో తిరుగులేని ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు



- **గజ్జల యోగానంద్**

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల యోగానంద్ అన్నారు. ప్రజా సమస్యలపై పాదయాత్రలో భాగంగా 65వ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణనగర్, ఆర్పీనగర్ కాలనీలో గజ్జల యోగానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సాధక బాధలు తెలుసుకుంటూ.. ప్రతి గడపకూ వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి ఆయన తెలుసుకున్నారు. యోగానంద్ మాట్లాడుతూ..ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని ప్రజలు ఇన్ని సమస్యలతో సతమతమవుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అధిక పన్నులు ఇస్తున్నటువంటి శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి అట్టడుగు స్థాయిలో ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అబద్దపు హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమీ లేదని యోగానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్‌రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ విద్యా కల్పన, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు ఏకాంత్ గౌడ్,, శక్తి కేంద్ర ఇన్‌చార్జి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మనోజ్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శక్తి కేంద్ర ఇన్‌చార్జి అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి ముత్యాలు, డివిజన్ కార్యదర్శి జితేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ గౌడ్, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సంధ్య, దయాకర్ రెడ్డి, మల్లేష్, మంజుల, శాలిని, ఉపేంద్ర, కళ్యాణ్ మియాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు రత్న కుమార్, బీజేవైఎం అధ్యక్షులు సిద్ధు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు సైతం మోడీ వైపు చూస్తున్నాయి



- **గజ్జల యోగానంద్**

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రధాని మోడీ 'మన్ కి బాత్' 104వ ఎపిసోడ్‌లో భాగంగా శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు ఎమ్మెల్యే గజ్జల యోగానంద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గచ్చిబౌలిలోని ర్యాడిసన్ హొటల్‌లో ఏర్పాటు చేసిన స్క్రీన్ నందు మన్‌కిబాత్ 104వ ఎపిసోడ్ వీక్షిం చారు. యోగానంద్ మాట్లాడుతూ..దేశపు చరిత్రలో 'మన్ కి బాత్' అపురూపమైన అరుదైన ఘట్టమని పేర్కొ న్నారు. ప్రతీ నెల చివరి ఆదివారం ప్రధాని మోడీ దేశా న్ని ఉద్దేశించి మన్‌కిబాత్ వేదికగా ప్రసంగించడం ఒక కొత్త అధ్యాయమని, బడుగు, బలహీన వర్గాలకు, ప్రతి భారతీయ పౌరుడికి ప్రధాని దగ్గర కావడానికి ఈ కార్య క్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 ప్రాజెక్టు మహిళా సాధికా రతకు చిహ్నంగా నిలిచిందని ప్రశంసించడం ద్వారా దేశ మహిళల స్థాయిని మోడీ మరింత పెంచారాని పేర్కొ న్నారు. సెప్టెంబర్లో ఢిల్లీలో జరిగే జీ-20 అధ్యక్షత బా ధ్యతలను స్వీకరించడం గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధిలు హాజరు కానున్నారని మోడీ వెల్లడించారని తెలిపారు. కార్యక్ర మాన్ని విజయవంతం చేసినందుకు శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు యోగానంద్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వం పీఆర్సీని ఏర్పాటు చేసి, 25 శాతం ఐఆర్‌ను ప్రకటించాలి

- **తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్**

నవతెలంగాణ-మంచాల



ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ఏర్పాటు చేసి, 25 ఐఆర్‌ను ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తపష్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్లలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కే జీబీవీలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బం దికి మినిమం టైం స్కేలు ఇవ్వాల ని, మోడల్ స్కూల్, గురుకుల పాఠ శాలలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనీ, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పారి శుధ్య కార్మికులను నియమించాలన్నారు. కార్య క్రమంలో తపస్ జిల్లా బాధ్యులు నర్సింహ తదితరులున్నారు.

హస్నాబాద్‌లో మహా వినాయక నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక

- **గౌరవ అధ్యక్షులుగా బి.పకీరప్ప ఎన్నిక**

నవతెలంగాణ-కొడంగల్

మహా వినాయక నూతన కమిటీ ఎన్నిక మండలం హస్నాబాద్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు హస్నాబాద్ సర్పంచ్ బి. పకీరప్ప తెలిపారు. శ్రీ మహా వినాయక నూతన ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పకీరప్ప, అధ్యక్షులు కొత్త హనుమంతు, ఉపాధ్యక్షులు చిన్న వెంకటయ్య, కార్యదర్శి బికె గొల్లకృష్ణ, ఉప కార్యదర్శి సురేందర్ గౌడ్, కోశాధికారి నర్సన్ గౌడ్, సహాయ కోశాధికారి వెంకటేష్, సాంస్కృతిక కార్యదర్శులు కోడంగంటి నరేష్, అశోక్, సంతు, సుదర్శన్, డెకరేషన్ కమిటీ రాజు, డి. సంజీవ, కె.రాములు, నాగప్ప, నరసింహ, భజన మండలి కమిటీ కృష్ణ, నర్సోజి, సీఎం బాబు, సాయిరాం, నర్సింలు, వెంకట్ రాములు, వెంకటయ్య, ఊరేగింపు కమిటీ ప్రకాష్, నయుం, బాల్‌రాజ్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, అంజి, అబ్దుల్, గొల్ల రాములు, సలహాదారులుగా లక్ష్మారెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, ఆనంద్, సిద్ధి లింగం, ముక్తార్, నాగేశ్వర్ రావు, మల్లప్ప, హనుమంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి



నవతెలంగాణ-బోడుప్పల్

ముస్లిం, ఇతర మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం పీర్జాదిగూడ కాంగ్రె స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ మైనార్టీ కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడు తూ.. మైనార్టీల అభ్యున్నతి కోసం పోరాడే పార్టీ, ఆలోచించే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ విభా గం ప్రధాన కార్యదర్శిగా ఎండీ. అబ్దుల్ మఖ్సూద్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ అష్రఫ్ అలీలను నియమిస్తూ మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ విభాగం చైర్మెన్ షేక్ ఖలీల్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన మైనార్టీ యువకులు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఘటకేసర్ మండల అధ్యక్షులు కర్రె రాజేష్, ఘట్కేసర్ మండల మున్సిపాల్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, మూడుచింతల్ పల్లి మండల అధ్యక్షులు నర్సింహ యాదవ్, కచవాని సింగారం గ్రామ అధ్యక్షులు మధు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.